సూర్య నేటి దినపత్రిక
బుధవారం 28 ఫిబ్రవరి 2024 పేజీలు 12
అమరావతి
గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్



రాజధాని రైతులకు..

## హైకోర్టులో ఊరట

వివరాలు 2లో..

## ఐదేళ్లు కాదు

### 30ఏళ్లు ఉండాలని వచ్చాను



- టీడీపీ నాయకులు డాక్టర్ పెమ్మసాని
- మంగళగిరి కంటే ఒక్క ఓటైనా తెనాలిలో ఎంపీకి పెరగాలి
- మాజీ ఎమ్మెల్యే ఆలపాటి

2లో..

## కొల్లుకి జన సేన మద్దతు లభించేనా ?

మచిలీపట్నం నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థిగా కొల్లు రవీంద్ర..!

వీరికి జనసేన మద్దతు ఎంతవరకు

అలకలు పూనిన బండి వర్గం సైకిల్ కి సహకరించేనా?

అధిష్టానం వీరికి ఇచ్చే హామీలు ఏమిటి ?

2

# అర్ధరాత్రి ఇసుక మాఫియా...



- టిప్పర్ లారీలతో రాత్రిపూట ఇసుక తరలింపు.
- పోలీసులకు సమాచారం ఇచ్చిన గ్రామస్తులు
- ఎస్సై నాగరాజు దాడి ఐదు టిప్పర్ లారీలు సీజ్
- ఇసుక తరలింపుతో దీవి మనగడే ప్రశ్నార్థకమంటున్న గ్రామస్తులు
- తరలిపోతున్న రక్షణ కవచం అనే కథనంతో ముందుగానే హెచ్చరించిన సూర్య పత్రిక

**కృత్తివెన్ను ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ :** మండల పరిధిలో అక్రమ ఇసుక తవ్వకాల ఆగడాలు రోజురోజుకు పెచ్చుమీరుతున్నాయి. రెండు వైపుల ఉప్పుటేరు, మరో రెండు వైపులా సముద్రం నడిమి గ్రామం ఇది చిన్న గొల్లపాలెం ముఖచిత్రం. చెట్టు కొమ్మ మీద కూర్చుని ఆ కొమ్మనే నరికి వేసుకునే ప్రబుద్ధుడిని ఏమంటారో అందరికీ విధితమే. సముద్ర ఆటుపోట్లకు దీవి నిత్యం కోతకు గురవుతు సముద్ర గర్భంలో కలిసి పోతుంటే ఎవరు ఏమైపోతే మనకేంటి మనకు రావలసిన రాబడి మనకు వస్తే చాలు అనుకునే వారు మరికొందరు. మిగతా 2లో

ఎన్నికల ప్రక్రియలో..

## కౌంటింగ్ కీలక ఘట్టం

- ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు
- లోటుపాట్లకు తావులేకుండా మౌలిక వసతుల కల్పన
- సాయుధ దళాలతో నిరంతర నిఘా, ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు
- జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ :** త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికలను అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో నిష్పక్షపాతంగా 3



## భద్రత ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై ముందస్తు భద్రత

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పామర్రులో పర్యటిస్తున్న నేపథ్యంలో భద్రత ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాజాబాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ జిల్లా పోలీసు అధికారి అద్నాన్ నయీమ్ అస్మితో కలిసి ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై ముందస్తు భద్రత సమన్వయం నిర్వహించారు. తొలుత పామర్రు బందర్ మార్గంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ను జిల్లా కలెక్టర్ ఎస్పీతో కలిసి పరిశీలించారు. అక్కడ ప్రముఖులు, స్థానిక నాయకులు వేచి ఉండేందుకు దివ్యాంగులు స్పందన అర్జీలు ఇచ్చేందుకు మిగతా 3లో

(మొదటిపేజీ తరువాయి)

## అర్ధరాత్రి ఇసుక మాఫియా



ఇప్పుడు ఇలాంటి పరిస్థితే చిన్న గొల్లపాలెం దీవిలో కొందరు తమ స్వలాభం కోసం దీవి మనుగడనే ప్రశ్నార్థకం చేస్తున్నారు. గత కొంతకాలంగా చిన్న గొల్లపాలెం దీవి సముద్ర కోతకు గురై వేల ఎకరాలు సముద్రపాలైనప్పటికీ కొంతమంది అక్రమార్కులు తమ స్వలాభం కోసం ఇసుక దిబ్బలను అమ్మేస్తున్నారు. దీనివల్ల 10 కిలోమీటర్ల నిడివి కలిగిన సుమారు 12 వేల జనాభా కలిగి ఉన్న చిన్న గొల్లపాలెం దీవి ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుందని పలువురు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొంతకాలంగా పక్క జిల్లాలకు అక్రమ ఇసుక రవాణా యదేచ్ఛగా సాగుతూనే ఉంది. యధావిధిగా సోమవారం అర్ధరాత్రి చిన్న గొల్లపాలెం గ్రామం నుంచి పశ్చిమగోదావరి జిల్లాకు టిప్పర్ లారీలతో అక్రమ ఇసుక రవాణా జరుగుతుందన్న సమాచారాన్ని గ్రామస్తులు పోలీసులకు అందించారు. వెంటనే స్పందించిన ఎస్ఐ నాగరాజు తహసిల్దార్‌కి సమాచారం ఇచ్చి గ్రామం నుంచి ఇసుకను తరలిస్తున్న లారీలను నిలిపివేశారు. మొత్తం ఐదు లారీలను పోలీస్ స్టేషన్‌కు తరలించి ఉదయం రెవెన్యూ కార్యాలయానికి అప్పచెప్పినట్లు ఎస్సై వివరించారు. దీనిపై తహసిల్దారు సుందర్ సింగ్ ను వివరణ కోరగా అర్ధరాత్రి సముద్రపు ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారన్న గ్రామస్తులు సమాచారంతో పోలీస్ వారు ఐదు టిప్పర్ లారీలను పట్టుకోవడం జరిగిందని సంబంధిత లారీ యజమానులకు అక్రమ ఇసుక రవాణా పై హెచ్చరించి కొద్దిగా ఫైన్ వేసినట్లు తెలిపారు.

### రాజధాని రైతులకు..

## హైకోర్టులో ఊరట

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** రాజధాని రైతులకు ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టులో ఊరట లభించింది. వారికిచ్చిన ప్లాట్లను రద్దు చేస్తూ జారీ చేసిన నోటీసులను న్యాయస్థానం కొట్టివేసింది. భూసేకరణ కింద రైతులకు గతంలో సీఆర్‌డీఏ ఈ ప్లాట్లు ఇచ్చింది. వీటిని రద్దు చేస్తూ 862 మందికి అధికారులు నోటీసులు జారీ చేశారు. ప్లాట్ల రద్దు.. సీఆర్‌డీఏ చట్టం, మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధమని నోటీసులను సవాల్ చేస్తూ పలువురు రైతులు హైకోర్టుకు వెళ్లారు. అయితే, చట్టంలో మార్పులు చేశామని ప్రభుత్వ తరఫు న్యాయవాదికోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇరువురి వాదనలు విన్న న్యాయస్థానం కమిషనర్, డిప్యూటీ తహసీల్దార్ ఇచ్చిన నోటీసులు చెల్లవని స్పష్టం చేసింది.

# కొల్లుకి జనసేన మద్దతు లభించేనా ?

**మచిలీపట్నం నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థిగా కొల్లు రవీంద్ర..!**

**వీరికి జనసేన మద్దతు ఎంతవరకు**

**అలకలు పూనిన బండి వర్గం సైకిల్‌కి సహకరించేనా ?**

**అధిష్టానం వీరికి ఇచ్చే హామీలు ఏమిటి ?**





**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** బందరు నియోజకవర్గ టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థిగా కొల్లు రవీంద్రను ప్రకటించారని టి.డి.పి. శ్రేణులు అంబరాన్ని అంటేలా సంబరాలు చేసుకున్నాయి. అసలు సమస్య ఇక్కడే ఉత్పన్నం అయ్యింది. బందరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి బండి రామకృష్ణ తనకు సీటు రాకపోవడం పట్ల తీవ్ర నిరాశను వ్యక్తం చేశారు. ఈ తరుణంలో రాష్ట్ర అధినాయకత్వ ఆదేశాల మేరకు కొల్లు రవీంద్ర, బండి రామకృష్ణ తో సమావేశమై కలసి పయనిద్దామని, మద్దతు ప్రకటించమని కోరారు. బండి ఈ సందర్భంగా మాట్లాడుతూ అధినాయకుడు పవన్ ఆదేశానుసారం తాను నడుచుకుంటానని కొల్లు కు మాటిచ్చారు. టిడిపి, జనసేన కూటమి కూడా నాయకులకు లోటు చేయదని, భవిష్యత్తులో సముచిత స్థానం కల్పిస్తామని మాట ఇవ్వాలని అంటున్నారు. మనసులో ఎన్ని అరమరికలు ఉన్నా, ఈ తరుణంలో కలిసి పయనిస్తేనే వైసీపీ ప్రభుత్వాన్ని ఎదుర్కోగలం, అనే నమ్మకాన్ని అధినాయకత్వం వారికి కల్పించాలి. జనసైనికులు కూడా పవన్ ఆదేశాల మేరకు అంకితభావంతో పని చేస్తాం అని, కొల్లు రవీంద్ర కు విజయాన్ని చేకూరుస్తామని చెప్తున్నారు కానీ మనసులో దాగి ఉన్న మర్మం, చిదంబర రహస్యం ఏమిటో? తెలుగుదేశం శ్రేణులు కూడా కలిసిమెలసి పొరపచ్చాలు లేకుండా జన సైనికులతో కలిసి పని చేస్తేనే విజయ తీరాలు చేరుకుంటారు అనడంలో ఏమాత్రం సందేహం లేదు. జన సేన మద్దత్తు కొల్లు రవీంద్ర కి లభిస్తుందా అన్న అనుమానాలు బందరు నియోజకవర్గ టి.డి.పి. శ్రేణుల్లో అంతర్గతంగా కలవరాన్ని రేపుతున్నాయి. ఎందుకంటే చివరి క్షణం వరకు తనకే టికెట్ అని అనుకుని భంగపడ్డ బండి ఆశలు, అడియాశలు అయ్యాయని జన సైనికులు ఆవేదన చెందుతున్నారు. పవన్ కళ్యాణ్ కూడా బండి రామ కృష్ణ కే బందరు సీటు అని ప్రకటించడం జరిగింది. మరి ఇలాంటి తరుణంలో ఎలాంటి హామీలు ఇస్తారు? జన సేన శ్రేణులు రాబోయే స్థానిక పదవుల్లో మెజారిటీ స్థానాల కోసం పట్టు పడుతున్నారు. ఈ విషయంలో రెండు పార్టీ ల మధ్య సమగ్ర అవగాహన కలగాలి. జన సైనికులకు భరోసా, సంపూర్ణ సహకారం టి.డి.పి. శ్రేణులు కల్పించాలి. అప్పుడే టి.డి.పి. వర్గాల ఆశలు, ఆశయాలు, నెరవేరతాయని విజ్ఞుల అంచనా. జన సైనికులు కొల్లు రవీంద్ర గెలుపుకు సహకరిస్తారా? టి.డి.పి.శ్రేణులు ఇచ్చే హామీ పై జన సేన ప్రయాణం ఉంటుందని అంచనా. ఇదే కొల్లు రవీంద్ర విజయం పై ఆధారపడి ఉంటుంది. ఎంతో సునిశితంగా అడుగులు వేస్తేనే టి.డి.పి. విజయం ఆధారపడి ఉంటుందని ప్రజానీకం అంచనా. జనసేన కేవలం 24 ఎమ్మెల్యే టికెట్లు, మూడు ఎంపీ టికెట్లలలో పోటీ చేస్తున్నట్టు ప్రకటించారు. ఇది జన సైనికుల్లో తీవ్ర నిరాశను నింపింది. కృష్ణాజిల్లాలో అవనిగడ్డ, పెనుమలూరు నియోజకవర్గాలు మినహా మిగిలిన నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేస్తుందని తెలిపారు. దానిలో భాగంగా మచిలీపట్నం నియోజవర్గంలో తెలుగుదేశం, జనసేన ఉమ్మడి అభ్యర్థిగా కొల్లు రవీంద్రను ప్రకటించారు. మచిలీపట్నం కి సంబంధించినంత వరకు గత ఎన్నికల్లో తెలుగుదేశం ఓటమికి కారణమైన జనసేన ఓటింగ్, ఈసారి ఉమ్మడిగా పోటీ చేసినా తెలుగుదేశానికి మద్దతు తెలుపుతుందా? అన్న అనుమానాలు ప్రజల్లో రేకెత్తుతున్నాయి. బండి రామకృష్ణకు మచిలీపట్నం ఉమ్మడి అభ్యర్థిగా టికెట్ ఇస్తానని పవన్ కళ్యాణ్ గతంలో మాట ఇచ్చారని,ఇప్పుడు తనకు సీటు ఇవ్వకపోవడంపై, జనసేన నాయకులలో వ్యతిరేకత కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. రవీంద్ర, బండి రామ కృష్ణ ను కలిసి మద్దత్తు కోరారు. పవన్ కళ్యాణ్ తో మాట్లాడతానని, పవన్ కళ్యాణ్ మాటకు తాను కట్టుబడి ఉంటానని బండి రామకృష్ణ ముభావంగా తెలిపినా, తనకు టిక్కెట్ రాలేదని బండి తీవ్ర నిరాశలో ఉన్నారు. ఇప్పటికే జనబాహుళ్యం కి బండి బాగా చేరువయ్యారు. జన సైనికులు తెలుగుదేశానికి మద్దతు ఇవ్వకపోతే పరిస్థితులు మరోలా ఉంటాయి. ఒకే ఒరలో రెండు కత్తులు ఇమడవు అన్నది సామెత. జన సైనికులు భవిష్యత్ లో లభించే పదవుల్లో సమ ప్రాతినిధ్యం కోరుతున్నారు. మరి వారి ఆశలు చిగురించేనా? టి.డి.పి. ఆశయం నెరవేరేనా? జన సేన ఓటింగ్ తెలుగు దేశానికి మళ్లింపు జరగాలంటే క్రింది స్థాయిలో ఇరువురు నేతల మధ్య సంపూర్ణ అవగాహన ఉండాలి. భవిష్యత్ ఎన్నికల్లో 50 డివిజన్లలో కార్పొరేటర్ స్థానాలకు, అలాగే బందరు మండలంలో సర్పంచ్ ల స్థానాలకు, ఎం.పి.టి.సి. స్థానాలకు జనసేన శ్రేణులకు సముచిత స్థానం కల్పించాలి అని జన సేన శ్రేణులు బలంగా కోరుకుంటున్నారు. ఇవన్నీ కార్యరూపం దాల్చాలంటే జన సైనికులలో భరోసా, ధీమా నింపాలి. ఇచ్చిన హామీలు తప్పక నెరవేరుతాయి అనే నమ్మకం, టి.డి.పి. శ్రేణులు జన సైనికులకి కల్పించడం పెద్ద యజ్ఞమే. దానిని బట్టి జన సైనికుల మద్దత్తు కొల్లు కి ఉంటుందని నిపుణుల అంచనా. ఏది ఏమైనా అధిష్టానం చొరవ తీసుకొని ఈ సమస్యలను పరిష్కరించకపోతే మచిలీపట్నంలో పొత్తు నిలబెట్టుకోకపోతే, నిరాశ, తొలగించకపోతే తెలుగుదేశం, జనసేన కూటమి గెలవడం కష్టమని నిపుణులు భావిస్తున్నారు. అటు పవన్ కళ్యాణ్ గాని ఇటు చంద్రబాబు గాని చొరవ తీసుకొని సమస్యను సమిష్టిగా పరిష్కరించాలని ఇరు నియోజకవర్గాల తెలుగుదేశం, జనసేన శ్రేణులు కోరుకుంటున్నారు. మరి కూటమి కష్టాలు ఎప్పుడు అధిగమిస్తుందో? విజయ బావుటా ఎవరు ఎగరేస్తారో? మరో 2 నెలలు వేచి చూడాలి. టి.డి.పి. విజయ తీరాలు చేరాలంటే జన సైనికుల ప్రణాళికలు చిత్త శుద్ధితో అమలు చేస్తేనే రవీంద్ర లక్ష్యం, గమ్యం చేరుకొని సంకల్ప బలంతో ఆశయం నెరవేర్చుకునే అవకాశం వస్తుందనడంలో ఏ మాత్రం సందేహం లేదు. మరి ఆ దిశగా జన సైనికులు అడుగులు వేస్తారా? కూటమి విజయానికి చేదోడు అందిస్తారా? కలిసి సమైక్యంగా పయనిస్తారా? ఇలా మిలియన్ డాలర్ ల ప్రశ్నలు ప్రజా హృదయాల్లో కదలాడుతున్నాయి.

## ఐదేళ్లు కాదు

### 30ఏళ్లు ఉండాలని వచ్చాను

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** రక్తాన్ని పసుపుతో నింపుకున్న కార్యకర్తలకు, నాయకులకు అభివందనమని టీడీపీ నాయకులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. తెనాలి నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఆత్మీయ పరిచయ సమావేశ కార్యక్రమం స్థానిక ఎన్వీఆర్ కల్యాణ మండపంలో మంగళవారం సాయంత్రం జరిగింది. కార్యక్రమంలో ముందుగా ఎన్టీఆర్





విగ్రహానికి పెమ్మసాని, ఆలపాటి పూలమాల వేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ పెమ్మసాని మాట్లాడుతూ కార్యకర్తల కోసం నిరంతరం పాటుపడ్డ అతి తక్కువ మంది నాయకుల్లో ఆలపాటి ఒకరని అన్నారు. తన వైపు నుంచి ఆలపాటికి ఎప్పుడైనా, ఎలాంటి సహాయానికైనా సిద్ధంగా ఉంటానన్నారు. నియోజకవర్గంలో ముఖ్యంగా టీడీపీ మహిళల గురించి మాట్లాడాలంటే వైసీపీ వాళ్లు ఎన్ని రకాలుగా వేధించినా మహిళా కార్యకర్తలు టీడీపీ తరఫున నిరంతరం పోరాడుతూనే ఉన్నారన్నారు. అమర్ రాజా వంటి ఫాక్టరీ ఎన్నో వేల మందికి అన్నం పెడుతున్నదని తెలిసినా, ఆ ఫ్యాక్టరీ రాష్ట్రం నుంచి వెళ్ళిపోయే వరకు జగన్ నిద్రపోలేదని చెప్పారు. హైదరాబాదు నుంచి విజయవాడకు ప్రశాంతంగా ప్రయాణించగలమని కానీ, విజయవాడ నుంచి తెనాలి రావాలంటే నరకప్రాయమేనన్నారు. నారా లోకేష్ ఏదైతే అనుకుంటారో అదే చేస్తారని, మంగళగిరిలో ఆయన పడే కష్టం చాలామందికి తెలియకపోవచ్చు కానీ, ఆయన ఒక గొప్ప నాయకత్వ లక్షణాలున్న నాయకుడని పెమ్మసాని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. టీడీపీ కష్టకాలంలో ఉన్న సమయంలో పవన్ కళ్యాణ్ రోడ్డుపైకొచ్చి చేయి అందించిన విధానం ఎన్నడూ మర్చిపోలేనిదని, అది గుర్తుంచుకొని కార్యకర్తలందరూ ఏ ఒక్క ఓటు కూడా మిస్ అవ్వకుండా 100% ఓట్లు పడేలా పని చేయాలని కోరారు. తాను ఏదైనా ఒక కార్యక్రమాన్ని మొదలుపెడితే పూర్తి చేయకుండా వదిలిపెట్టడం తనకు తెలియదని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. అనంతరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ అన్ని దానాల కంటే విద్యా దానం గొప్పదని నమ్మిన వ్యక్తి డాక్టర్ పెమ్మసాని అని కొనియాడారు. నేడు అమెరికాకు వెళ్లి వైద్య విద్య అభ్యసించాలనుకునే ప్రతి విద్యార్థికీ డాక్టర్ పెమ్మసాని జర్నల్ ఎంతగానో ఉపయోగపడుతుందని, ఒకరికొకరు అండగా నిలబడ్డ పెమ్మసాని సోదరులు త్వరలో ప్రజలకు కూడా అండగా ఉంటామని ఉమ్మడి భరోసా ఇస్తూ ముందుకు వస్తున్నారన్నారు. తాను 3 రోజుల క్రితం కలిసినప్పుడు తన గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అవసరం లేదని చంద్రబాబు తనతో



చెప్పారని, ఎలా న్యాయం చేయాలో తమకు వదిలేయమని బాబు, లోకేష్ తెలిపారని ఈ సందర్భంగా కార్యకర్తలకు ఆలపాటి వివరించారు. గతంలో ఈ పార్లమెంటు తెనాలి పేరు మీదనే ఉండేదని, విభజిత జిల్లాల తర్వాత గుంటూరు పార్లమెంటుగా మారిన నేపథ్యంలో పెమ్మసాని రాక తర్వాత అయినా ఈ పార్లమెంటుకు తెనాలి పేరు పెట్టేలా చూడాలని పెమ్మసానిని ఆలపాటి కోరారు. మంగళగిరి కంటే ఒక్క ఓటైనా ఎంపీకి తెనాలిలో ఎక్కువ ఓట్లు రావాలని కార్యకర్తలకు ఆలపాటి రాజా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి టీడీపీ నాయకులు డాక్టర్ దక్షిణామూర్తితో పాటు గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయి నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఎదురుబీడెం గ్రామపంచాయతీలో గల పోరాటపర్వ నగర్ కల్మషం లేని నవ్వు,మచ్చ లేని మనిషి స్వచ్ఛమైన మనసు వున్న మన వైస్సార్సీపీ మైలవరం నియోజకవర్గం సమన్వయకర్త సర్నాల తిరుపతిరావు సోమవారం సాయంత్రం ఎదురుబిడెం గ్రామ పంచాయతీ, పోరాట పర్వం లో గడప గడపకు వెళ్లి కరపత్రం ఇస్తూ ప్రజలతోమమేకం అవుతూ ప్రతి అవ్వతో అక్క చెల్లమ్మలతో, అన్న దమ్ములతో కలుపుగోలుగా, సమస్యలను తెలుసుకుంటూ, మాట్లాడుతూ పర్యటించారు. సర్నాలతిరుపతి రావు మాట్లాడుతూ ప్రతి ప్రతి గడపకు వెళ్తుంటే వారు నాపై చూపించే అభిమానం ఆత్మీయత, వారి కుటుంబంలో మనిషిగా నన్ను ఆదరిస్తున్నారు అంటే జగన్ నాపై నమ్మకం ఉంచి నియోజవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను నియమించిన జగనన్నకు నా ఊపిరి ఉన్నంతవరకు ఆయనకు రుణపడి ఉంటానని వారికి హృదయపూర్వక ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను అక్క చెల్లెలు వారి సొంత తమ్ముడిలా అన్నలా ఆదరించి హారతులు ఇస్తుంటే ఇంతటి అభిమానాన్ని పొందే అదృష్టం నాకు దక్కిందంటే అది ఆ జగనన్న పుణ్యమే అని చెప్పాలినాకు ఇచ్చే ప్రతి హారతి ప్రతి ఆశీర్వాదం ప్రజల నుండి పొందే అభిమానం, ఆప్యాయత నా జగనన్నకే సొంతంజగనన్న అందించిన సంక్షేమ పథకాలు ప్రతి గడపకు తొక్కుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి వారికి అందిన సంక్షేమ పథకాల గురించి తెలుసుకుంటూ అలాగే గ్రామంలో ఉన్న సమస్యల గురించి వాటి పరిష్కారం చేసేవిధంగా చూడటం జరిగింది. అలాగే జగనన్న అర్హులైన ప్రతి ఒక్కరికి కుల, మత ప్రాంత బేధాలు లేకుండా పార్టీలు అతీతంగా సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందించడమే లక్ష్యంగా పని చేయడమే మాధ్యేయంగా ఇంకా భవిష్యత్ లో మరెన్ని పథకాలు అందించే విధంగా పని చేస్తాం అంటూ గడప గడపకు తిరుగుతూ అందరిని పలకరించు కుంటూ పర్యటన కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, సర్పంచ్ లు నాయకులు, పార్టీ పెద్దలు, గ్రామ ఇంచార్జ్ లు, వివిధ నామినేటేడ్ హోదాలలో ఉన్నవారు, పార్టీ నాయకులు, బూత్ లెవెల్ ఏజంట్లు, సచివాలయం కన్వీనర్లు, వాలేంటీర్లు, గృహ సారధులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ సానుభూతి పరులు, సోషల్ మీడియా సభ్యులు పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరున పేరునా ధన్యవాదాలు తెలిపారు.



## ముగిసిన అమ్మవారి వార్షికోత్సవాలు

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** చల్లపల్లి మండలం లక్ష్మీపురంలోని శ్రీబాలా త్రిపుర సుందరీ సహిత లక్ష్మీ నాంచారమ్మ తల్లి అమ్మవారి దేవాలయ 92వ వార్షిక ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈనెల 20వ తేదీన ఉత్సవాలు ప్రారంభం కాగా, ప్రతి రోజూ వివిధ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలో అమ్మ వారి గ్రామోత్సవం నిర్వహించిన అనంతరం అమ్మవారు ఆలయానికి చేరగా, మంగళవారం అమ్మవారికి ఉయ్యాల ఉత్సవం నిర్వహించారు. ఆలయ కమిటీ పెద్దలు దాలిపర్తి నారాయణరావు, కమిటీ సభ్యుల పర్యవేక్షణలో ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఉత్సవాల సందర్భంగా హరికథలు, బుర్రకథలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## భద్రత ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి

(మొదటిపేజీ తరువాయి)

ఎల్ వన్, ఎల్ టు, ఎల్ త్రీ వరుసలు, పగోడాలు పక్కాగా ఏర్పాటు చేయాలన్నారు. హెలిప్యాడ్ ప్రాంతంలో ఉన్న గడ్డివాములు, ఇంకా మిగిలిపోయిన గడ్డిని వెంటనే తొలగించి భూమిని చదును చేయాలన్నారు. అక్కడ ఒక వైద్య శిబిరంతో పాటు మంచినీటి సదుపాయము ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం వారు అక్కడి నుండి బహిరంగ సభా స్థలికి చేరుకొని అక్కడ వేదిక ఏర్పాట్లను పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రాకపోకలు సజావుగా జరిగేలా సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రధాన రహదారి నుండి సభాస్థలికి చేరుకునే రహదారి మార్గం చదును చేసే పనులు ముమ్మరం చేయాలన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఉయ్యూరు ఆర్డిఓ డి రాజు అదనపు ఎస్పీ జి వెంకటేశ్వరరావు, ఐ ఎస్ డబ్ల్యూ డి ఎస్ పి ఆశీర్వాదము, ఇన్స్పెక్టర్ అర్జున్ రాజు, ఆర్ అండ్ బి ఇంజనీరు శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ ఎస్ ఈ విజయ్ కుమారి, గుడివాడ డిఎస్పి శ్రీకాంత్, డి ఎం హెచ్ వో డాక్టర్ గీత బాయి, జిల్లా అగ్నిమాపక అధికారి ఏసురత్నం తహసిల్దార్ పల్లవి తదితర అధికారులు పాల్గొన్నారు.

# కులం చూసి టిక్కెట్ ఇస్తే ఓటమి తప్పదు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** రాజకీయ పార్టీలు అన్ని ఒకే సామాజిక వర్గం వారికి టిక్కెట్లు ఇవ్వడం దేనికి సంకేతం అని కులం చూసి టిక్కెట్లు ఇస్తే ఓటమి తప్పదని, బలహీన వర్గాల్లో అసంతృప్తి మొదలైందని జిల్లా మాలమహానాడు అధ్యక్షులు దోవా గోవర్ధన్ అన్నారు. ఆయన మంగళవారం స్థానికవిలేకరులతో మాట్లాడుతూ అవనిగడ్డలో ఒక సామాజిక వర్గం రాజ్యమేలడం ఎంత వరకు సబబు అని, కొత్తవారు పాత పాటే పాడితే మార్పు సాధ్యం కాదు......తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అని దోవా అన్నారు. నూతనంగా వచ్చే పార్టీలు పాత విధానమే అవలంబించడం తమ పార్టీపై ఉన్న పేరును సార్ధకం చేసుకుంటున్నట్లు బలహీన వర్గాలు భావించాలా ? ఈ నియోజవర్గంలో ఎస్.సి, ఎస్.టి వర్గాలు సుమారు 50 వేల పైన, బిసిలు 60 వేలకు పైగా ఓట్లు కలిగి ఉన్నారని తెలిసి కూడా వారిని విస్మరించడం బాధ కరం అన్నారు. సుమారుగా 65 వేల ఓట్లతో ఎక్కువగా ఉన్న ఓ సామాజిక వర్గం వారికే అన్ని పార్టీలు టిక్కెట్ కేటాయింపులో ముందు ఉండటం మిగిలిన వారి నాయకత్వంపై దృష్టి పెట్టకపోవడం వారిని అవమానించడమే అవుతుందన్నారు. ఒకే సామాజిక వర్గం వారు మూడు పార్టీల తరుపున పోటీచేస్తుంటే వారు సొంత సామాజిక వర్గం ఏకపక్షంగా ఓట్లు ఎలా వేస్తారో ఆలోచించాలి. ఈ పర్యాయం ఇదే తరహాలో కొత్త పార్టీల వారు తమ రాజకీయం కొనసాగిస్తే బడుగు, బలహీన వర్గాల వారు ప్రస్తుతం ఉన్న ప్రత్యామ్నాయ ఆలోచన మార్చుకుని సరైన తీర్పు ఇవ్వడం ఖాయం అన్నారు. కొన్ని దశాబ్ధాలుగా కొన్ని రాజకీయ పార్టీల సిద్ధాంతాలకు కట్టుబడి ఎవ్వరిని అభ్యర్థిగా ప్రకటించినా రాష్ట్ర స్థాయి నాయకత్వంపై నమ్మకంతో ఓటు వేస్తే ప్రజలు ఇక్కడ ఉన్నారు, కాని కొత్త పార్టీల నుంచి కూడా అదే ఆలోచన చేస్తే అవకాశం ఇస్తారా లేదా అనేది సందేహమే. కావున పార్టీల అధ్యక్షులు సరైన ఆలోచన చేయాలని దోవా అన్నారు.

## ఎన్నికల ప్రక్రియలో కౌంటింగ్ కీలక ఘట్టం

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లలో భాగంగా ఈసీఐ మార్గదర్శకాలకు అను గుణంగా డిస్ట్రిబ్యూ షన్, రిసెప్షన్, స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ కేంద్రాలను గుర్తిం చి ప్రతిపాదనలు పంపామని.. వీటిలో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. మంగళవారం కలెక్టర్ డిల్లీరావు.. పోలీస్ కమి షనర్ కాంతిరానా టాటా, జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్, ఉన్నతా ధికారులతో కలిసి ఇబ్రహీంపట్నం మండలం, జూపూడిలోని నోవా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, నిమ్రా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, నిమ్రా కాలేజ్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ భవనాలను పరిశీలించారు. స్ట్రాంగ్‌రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాలకు అవసరమైన ఏర్పాట్లపై చర్చించి.. తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు మార్గనిర్దేశనం చేశారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ భారత ఎన్ని కల కమిషన్ మార్గదర్శ కాలను తు.చ. తప్పకుండా పాటిస్తూ స్ట్రాంగ్‌రూం, కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. విజయవాడ సెంట్రల్, విజయవాడ పశ్చిమ, తిరువూరు, నందిగామ నియోజవర్గాల ఓట్ల కౌంటింగ్‌కు నోవా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీని.. అదే విధంగా జగ్గయ్యపేట, విజయవాడ తూర్పు నియోజకవ ర్గాలకు నిమ్రా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీని.. మైలవరం నియోజకవర్గానికి నిమ్రా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌ను ప్రతిపాదించినట్లు వివరించారు. పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం కట్టుదిట్టమైన భద్రతతో ఈవీఎంలను స్ట్రాంగ్‌రూంలకు చేర్చి భద్రపరచడం, అనంతరం వాటిని కౌంటింగ్ కేంద్రాలకు చేర్చడం, కౌంటింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు అనువుగా ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ఒక్కో నియోజకవర్గానికి సంబంధించిన కౌంటింగ్ కేంద్రంలో లేఅవుట్ ప్రకారం 28 టేబుళ్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. విద్యుత్ సరఫరా, తాగునీరు, మరుగుదొడ్లు.. ఇలా ప్రతి అంశంపైనా ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్లు వెల్ల డించారు. భద్రత పరంగా కూడా పటిష్ట ప్రణాళికతో ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. నిరంతర సీసీ కెమెరాల నిఘా, ప్రత్యేక సాయుధ బలగాల పహారా, బ్యారికేడింగ్ ఉంటుందన్నారు. స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ కేంద్రాల నిర్వహణలో పాల్గొనే అధికారులు, సిబ్బందికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు ప్రవేశానికి సంబంధించి ప్రత్యేక మార్గం, సూచికలు ఏర్పాట్లు చేయనున్నట్లు వివరించారు. అధికారిక కమ్యూనికేషన్ గది, అందులోని మౌలిక వసతులు, మీడియా సెంటర్, పబ్లిక్ కమ్యూనికేషన్ గదులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలక ఘట్టమైన కౌంటింగ్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు అనువైన భవనాలు, మౌలిక వసతులు, భద్రత, అధికారులు, సిబ్బందికి అవసరమైన సౌకర్యాలు.. ఇలా ప్రతి విషయం లోనూ ప్రణాళిక ప్రకారం, అప్రమత్తతతో ఏర్పాట్లు చేయడం జరుగుతుందని కలెక్టర్ డిల్లీరావు స్పష్టం చేశారు.



## ఛైర్‌పర్సన్ పూర్ణమ్మని మర్యాదపూర్వకంగా కలిసిన గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిశీలకులు

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఠాగుర్ గ్రంధాలయంలో ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్పర్సన్ తిప్పరమల్లి జమల పూర్ణమ్మని కృష్ణా జిల్లా గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిశీలకులు కె వి శ్రీనివాసరావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కృష్ణా జిల్లా గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిశీలకులు కె వి శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రంధాలయాల వల్ల ఎన్నో ఉపయోగాలున్నాయన్నారు. విద్య నిరంతర ప్రక్రియను దానిని గ్రంధాలయాల ద్వారా నెరవేర్చుకోవచ్చునన్నారు. జ్ఞానం పెంపొందించుకొనుటకు ఉద్యోగ సాధనకు పలు రకాలుగా గ్రంధాలయాలు ఉపయోగపడతాయన్నారు. గ్రంధాలయాలను ఛైర్పర్సన్ తిప్పరమల్లి జమల పూర్ణమ్మ నిర్వహిస్తున్న తీరుతో అందరి ఆదరాభిమానాలను ఆమె పొందుతున్నారన్నారు.

## ఐఎస్ఆర్ఎల్ అధికారిక వాహన భాగస్వామిగా టొయోటా హిలక్స్




**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఇండియన్ సూపర్‌క్రాస్ రేసింగ్ లీగ్ తో టొయోటా కిర్లోస్కర్ మోటర్ తన అద్భుతమైన భాగస్వామ్యాన్ని కొనసాగిస్తోంది. తమ ప్రతిష్టాత్మకమైన హిలక్స్‌ను దాని అధికారిక వాహన భాగస్వామిగా ప్రదర్శిస్తోంది. భారత దేశంలో నిర్వహిస్తున్న ఐఎస్ఆర్ఎల్ ప్రపంచంలోని మొట్టమొదటి ఫ్రాంఛైజీ ఆధారిత సూపర్‌క్రాస్ లీగ్‌గా గుర్తించబడింది. ప్రతిష్టాత్మక హిలక్స్ మరపురాని అనుభవాలను సృష్టిస్తూ, ప్రేక్షకులను ఆకర్షించింది. దేశవ్యాప్తంగా మోటర్‌స్పోర్ట్స్, ఆటోమొబైల్ ఔత్సాహికులకు కొత్త ప్రమాణాలను ఏర్పాటు చేసింది. లీగ్ మూడవ దశను బెంగుళూరులోని చిక్కజాల ఓపెన్ గ్రౌండ్ లో ముగించింది. ఈ చివరి రౌండ్‌కు 7000కు పైగా అభిమానుల పాల్గొనడంతో అపూర్వ విజయం సాధించింది.

## సహజ సుగుణాలతో విలాసవంతమైన సంతూర్ షవర్ జెల్ శ్రేణి విడుదల




**విజయవాడ, మేజర్ న్యూస్ :** విప్రో కన్స్యూమర్ కేర్, లైటింగ్ హౌస్ ఆఫ్ బ్రాండ్‌ల నుండి నం.2 విశ్వసనీయ టాయిలెట్ సోప్ బ్రాండ్ సంతూర్, దాని ఎక్స్‌టెన్షన్స్ కేటగిరీ కింద సంచలనాత్మక షవర్ జెల్ శ్రేణిని విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ తాజా వెంచర్ షవర్ జెల్ కేటగిరీలోకి బ్రాండ్ యొక్క, "ఫీలింగ్ యంగ్ లైక్ ఎస్టర్డే, ఎవిరిడే" అనే ప్రతిపాదన యొక్క సారాంశాన్ని సజావుగా సూచిస్తుంది. కచ్చితత్వం, సంరక్షణను అందించేందుకు తయారు చేసిన సంతూర్ షవర్ జెల్ శ్రేణి మూడు ప్రత్యేకమైన వేరియంట్‌లలో అందుబాటులోకి వచ్చింది. ప్రతి వేరియంట్ రెండు సహజ పదార్థాల సమృద్ధిని మిళితం చేస్తుంది. చందనం, గార్డెనియా ఇవి తేమ కోసం, నిమ్మకాయ, ఫ్రాంగిపానీ చర్మాన్ని రిఫ్రెష్ చేయడానికి, కుంకుమపువ్వు, మేరిగోల్డ్ ప్రకాశవంతమైన చర్మం కోసం అందుబాటులోకి తీసుకువచ్చింది.

## పైలెట్ ప్రాజెక్టుకు కొట్టిన గండిని పూడ్చకపోతే ఉద్యమం



**గన్నవరం, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ :** గన్నవరం లోని సగం మంది ప్రజలకు మంచినీటిని అందించే పైలట్ ప్రాజెక్టులో కొట్టిన గండిని తక్షణమే పూడ్చి వేయాలని సిపిఎం నాయకులు హెచ్చరించారు. గన్నవరం పట్టణంలోని సిపిఎం నాయకులు పటాన్ సర్దార్, ప్రసాద్, వార్డు సభ్యులు గుండిమెడ ఉదయ భాస్కరరావులు పైలెట్ ప్రాజెక్టుకు కొట్టిన గండిని మంగళవారం పరిశీలించారు. మంచినీటి చెరువులోకి తొండంగట్టు చెరువులో ఉన్న మురుగునీటిని మళ్ళించడం సరికాదన్నారు.



# ఎన్నికల సంగ్రామం

సార్వత్రిక ఎన్నికల గడువు దగ్గరపడే కొద్ది రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త మార్పులు చోటుచేసుకుంటున్నాయి. గుంటూరు జిల్లాలో రాజకీయం వేడెక్కింది. అగ్రవర్ణాలకు దీటుగా బలహీన వర్గాల నేతలు కూడా పోటీ చేయడానికి పిడికిలి బిగిస్తున్నారు. అయితే గుంటూరు పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో ఇరు పార్టీలు సీట్లు కేటాయింపులో. వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. ఈ పార్లమెంట్ పరిధిలో గుంటూరు తూర్పు, గుంటూరు పశ్చిమ, మంగళగిరి, తెనాలి, పొన్నూరు, ప్రత్తిపాడు, తాడికొండ నియోజకవర్గాలు ఉన్నాయి. వీటిలో తాడికొండ, ప్రత్తిపాడు నియోజకవర్గాలు ఎస్సీలకు రిజర్వ్ చేశారు. గుంటూరు తూర్పు అధిక శాతం ఓటర్లు ఉన్న ముస్లిం మైనార్టీలకు కేటాయించటం తెలుగుదేశం ఆవిర్భవించిన 1983 నుంచి కొనసాగుతూనే ఉంది. ఇక ఈసారి మంగళగిరి సీటు కోసం బీసీలు పట్టుబడుతున్నారు. వైకాపా ఇప్పటికే బీసీ నేత పద్మశాలి వర్గానికి చెందిన గంజి చిరంజీవి పేరును సమన్వయకర్తగా ప్రకటించింది. తెదేపా మంగళగిరి నుంచి నారా లోకేష్ పేరు ప్రకటించింది. ఇక తెనాలి, పొన్నూరు సెగ్మెంట్లలో. బలమైన బీసీ నాయకులు వున్నా వారిని అగ్రవర్ణ సామాజిక పార్టీ నాయకులు ఎదగనివ్వటంలేదని విమర్శలు వస్తున్నాయి. ఈ రెండు నియోజకవర్గాల్లో అగ్రవర్ణాలదే పెత్తనం గా కొనసాగుతోంది. ఈసారి 2024 లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో అధికార వైకాపా ఒక అడుగు ముందుకేసి గుంటూరు పశ్చిమ, మంగళగిరి సెగ్మెంట్లను బీసీలకు కేటాయించింది. బీసీ సామాజిక వర్గానికి చెందిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజిని గుంటూరు పశ్చిమ నుంచి వచ్చే ఎన్నికల్లో పోటీ చేయటం ఖాయమైంది. మంగళగిరి నుంచి మరో బిసి గంజి చిరంజీవి నీ పోటీకి నిలిపేందుకు ఆయన పేరు సమన్వయకర్త గా ప్రకటించారు.... ఎన్నికల్లోగా ఎన్ని మార్పులు జరుగుతాయో చూడాలి. ఇదిలా ఉండగా గుంటూరు పార్లమెంటు ను వైకాపా తెదేపా ఇరు పార్టీలు అగ్రవర్ణాలకు దాదాపు కేటాయించాయి....



- మంగళగిరి పై చేనేత నేతల గురి
- గుంటూరు పశ్చిమ సెగ్మెంట్పై పలువురు బిసి నేతల కన్ను
- చిలకలూరిపేట నుండి గుంటూరుకు బదిలీ అయిన వైకాపా మంత్రి విడుదల రజిని
- బలమైన బీసీలు ఉన్నా ఎదగనివ్వని పొన్నూరు, తెనాలి పార్టీల నేతలు
- తెదేపా నుంచి గుంటూరు పశ్చిమ టికెట్ కోసం బలమైన బీసీ నేతలు ప్రయత్నాలు
- ఆది నుంచి ముస్లింలకు గుంటూరు తూర్పు కేటాయింపు.
- గుంటూరు పార్లమెంటు పరిధిలో బిసి

గుంటూరు పార్లమెంటు నియోజకవర్గం

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

# గుంటూరుకు బీసీ ఘాటు




సార్వత్రిక ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. మార్చి 2 వ వారంలో పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికలకు నోటిఫికేషన్ విలువడి అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. గుంటూరు పార్లమెంటు పరిధిలో ఉన్న గుంటూరు తూర్పు, గుంటూరు పశ్చిమ, తాడికొండ, మంగళగిరి, ప్రత్తిపాడు, తెనాలి, పొన్నూరు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఆయా నియోజకవర్గాల నుంచి పోటీ చేయడానికి తెలుగుదేశం, వైకాపా నుంచి పలువురు ఆశావాహులు ఉత్సాహంగా ఉన్నారు. గుంటూరు పార్లమెంటు పరిధిలోని ఎక్కువ నియోజకవర్గాల్లో వైకాపా 2024 అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థులను దాదాపు ఖరారు చేసింది. రాష్ట్రంలో కీలకమైన గుంటూరు పార్లమెంటు నియోజకవర్గం లో పెద్ద ఎత్తున బిసి సామాజిక వర్గాలకు చెందిన ఓటర్లు ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఈ స్థానాన్ని ఒక ఆచారంగా కమ్మ సామాజిక వర్గీయులకు కట్టబెడుతూ వచ్చాయి. గతంలో కాంగ్రెస్ పార్టీ ఆచార్య ఎన్.జి.రంగా కు ఆ తర్వాత రాయపాటి సాంబశివరావు కేటాయిస్తూ వచ్చింది. ఎక్కువమంది బీసీలు ఉన్న వారికి ఈ సీటు అప్పట్లో తెదేపా, కాంగ్రెస్ పార్టీలు ఇవ్వలేదు. ఒకసారి మాత్రం ఎన్టీ రామారావు ముస్లిం సామాజిక వర్గానికి చెందిన లాల్ జాన్ బాషా కు టికెట్ ఇచ్చి ఆయనను గెలిపించి, ఎన్జీరంగాను ఓడించి చరిత్ర సృష్టించారు. 2014, 2019, ఎన్నికల్లో కూడా ఇది పార్టీలు అగ్రవర్ణాలకి ఈ టికెట్ను కేటాయించాయి. 2024 లో జరగబోయే ఎన్నికల్లో కూడా ఈ టికెట్ను అగ్రవర్ణాలకి ఇరు పార్టీలు కేటాయించాయి. పార్లమెంట్ బరిలో నిలిచేందుకు బలమైన బిసి నేత ఉన్నప్పటికీ ఇరు పార్టీలు వారికి ఈ టికెట్ ఇవ్వడానికి సుఖంగా లేనట్లు తెలుస్తోంది. ఇక ఈ పార్లమెంట్ పరిధిలో ఉన్న ప్రత్తిపాడు, తాడికొండ నియోజకవర్గాలు ఎస్సీలకు రిజర్వ్ చేయబడ్డాయి. ముస్లింలు ఎక్కువగా ఉన్న గుంటూరు తూర్పు నియోజకవర్గాన్ని 1983నుంచి పొలిటికల్ పార్టీలు ముస్లిం అభ్యర్థులకు కేటాయిస్తున్నాయి. ఈ పార్లమెంట్ పరిధిలో మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో బీసీలు ఎక్కువగా ఉన్నారు. అయినప్పటికీ వారికి కాకుండా 2019లో తెలుగుదేశం నారా లోకేష్ కి టికెట్ ఇవ్వగా, వైకాపా ఆళ్ల రామకృష్ణారెడ్డినీ పోటీకి నిలిపింది. ఈసారి మంగళగిరిని బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి కేటాయించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. అదేవిధంగా వైకాపా ఇప్పటికే గుంటూరు పశ్చిమ నియోజకవర్గము నుంచి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి బీసీ సామాజిక వర్గానికి చెందిన మహిళా మంత్రి విడుదల రజిని ఎంపిక చేసింది. ఆమె పేరును కూడా సీఎం జగన్ ప్రకటించారు. మంగళగిరి నుంచి పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన గంజి చిరంజీవి పేరును సమన్వయకర్తగా వైకాపా అధినేత ప్రకటించారు. దీన్ని బట్టి చూస్తే గుంటూరు పార్లమెంటు పరిధిలోని గుంటూరు తూర్పును వైకాపా ముస్లిం మహిళ అభ్యర్థిని షేక్ నూరి ఫాతిమా ను ప్రకటించారు. ఇప్పటివరకు తెదేపా, జనసేన కూటమి ఈ పార్లమెంట్ పరిధిలో ఏ నియోజకవర్గానికి అభ్యర్థిని ప్రకటించలేదు, ఇంకా పొత్తులపై తెదేపా, జనసేన కసరత్తు చేస్తూనే ఉన్నాయి. తాజా సమాచారం ప్రకారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గాన్ని బీసీలకు కేటాయించేందుకు తెదేపా ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ ఈ నియోజకవర్గాన్ని పొత్తులో భాగంగా జనసేన పార్టీకి కేటాయిస్తే యాదవ సామాజిక వర్గానికి చెందిన జనసేన కీలక నేత బోనబోయిన శ్రీనివాస యాదవ్ పోటీ చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి...

## బీసీ ఓటర్లు అధికంగా ఉన్న మంగళగిరి

ఇదిలా ఉండగా మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గం ఎప్పటినుంచో బీసీలకు కంచుకోటగా ఉంది. ఈ సెగ్మెంట్లో గతంలో బీసీలే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసి విజయం సాధించారు. 2014లో తెదేపా బీసీ సామాజిక వర్గానికి చెందిన గంజి చిరంజీవికి టికెట్ ఇవ్వగలరు వైకాపా తమ పార్టీ సామాజిక వర్గానికి ఆళ్ల రామకృష్ణారెడ్డి టికెట్ ఇవ్వడంతో ఆయన ఎక్కడి నుంచి గెలుపొందారు. గంజి చిరంజీవికి మంచి పట్టు ఉన్న ఆర్థిక బలం లేకపోవడం ఓటమి పాలయ్యారని అప్పట్లో పెద్ద ఎత్తున ప్రచారం సాగింది. ధన బలం చూడకుండా బిసి సామాజిక వర్గాలు అధికంగా ఉన్న ఈ నియోజకవర్గంలో ఇరు పార్టీలు వారికే పోటీ చేసే అవకాశం కల్పిస్తే డబ్బు ఖర్చు తగ్గడంతో పాటు బీసీలకు అవకాశం కల్పించినట్లు పలువురు నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. ఇదిలా ఉండగా 2019లో తెలుగుదేశం తన పార్టీ అభ్యర్థిగా నారా లోకేష్, వైకాపా అప్పటి సిటింగ్ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి బరిలోకి దింపడంతో ఈ సీటుపై ఆశ పెట్టుకున్న ఇరు పార్టీల బీసీ నాయకులు పూర్తిగా నిరాశకు గురయ్యారు. మంచిపట్టున్న బీసీలను కూడా ఇరు పార్టీలు మరిచిపోవడం చర్చనీయం మారింది. గతంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ఈ సెగ్మెంట్ నుంచి బీసీలకే టికెట్ ఇస్తూ వచ్చింది. గతంలో ఆర్థిక స్తోమత లేకపోయినా బిసి కార్డుతో గోలి వీరాంజనేయు,లుమురుగుడు హనుమంతరావు, శ్రీదేవి తదితరులు గెలుపొంది రాష్ట్ర శాసనసభలు వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం తమ గళాన్ని బలంగా వినిపించారు. గోలి వీరాంజనేయులు, మురుగుడు హనుమంతరావు, అప్పటి రాష్ట్ర మంత్రివర్గంలో కీలకమైన కీలకమైన మంత్రి పదవులను నిర్వహించారు. ప్రస్తుతం మరో రెండు నెలల్లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో మంగళగిరి నుంచి పోటీ చేసేందుకు అటు వైకాపా ఇటు తెదేపా, జనసేన పార్టీల నుండి పలువురు. జోరుగా ప్రయత్నాలు చేస్తున్నారు. తెదేపా నుంచి ఇప్పటికే లోకేష్ పోటీ చేయటం ఖరారు అయింది. దీంతో సామాజిక వర్గాలపరంగా ఎక్కువ ఓటింగ్ శాతం ఉన్న బీసీ నాయకుల ఆశలపై నీళ్లు చలినట్లుంది. పలువురు బీసీ నాయకులు లోన అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. వైకాపా బిసి సామాజిక వర్గం ఓట్ల బలాన్ని గుర్తించి ఆ సామాజిక వర్గానీ చెందిన బీసీ నేత గంజి చిరంజీవిని మంగళగిరి నియోజకవర్గం సమన్వయకర్తగా నియమించడంతో తెదేపాలో కూడా ఆలోచన మొదలైంది.









## గుంటూరు పశ్చిమకు రజిని షిఫ్ట్



బీసీ సామాజిక వర్గానికి చెందిన చిలకలూరిపేట ఎమ్మెల్యే విడుదల రజిని రాష్ట్ర మంత్రివర్గంలో వైద్యారోగ్య శాఖ మంత్రిగా పనిచేస్తున్నారు. ఈసారి సీఎం జగన్ వ్యూహాత్మకంగా వ్యవహరించి రజిని నీ చిలకలూరిపేట నుంచి గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి బదిలీ చేశారు. వ్యూహాత్మకంగా వ్యవహరించి బీసీ కార్డు గుంటూరులో ప్రయోగించారు. దీంతో పలువురు బీసీ నాయకులు రజిని తో సమావేశమై ఆమె వినిపించేందుకు వ్యూహరచన చేస్తున్నారు. తెదేపా నుంచి కూడా బిసికె ఇవ్వాలనే వాదన తెరపైకి వచ్చింది. దీంతో పలువురు నాయకులు తమ ప్రయత్నాలను. ముమ్మరం చేశారు.

## గుంటూరు పశ్చిమ తెదేపాలో పలువురు బీసీ నేతలు ప్రయత్నం....



రాష్ట్రంలో అత్యంత కీలకమైన గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుంచి తెదేపా నుంచి పోటీ చేసేందుకు పలువురు నేతలు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు, ఎప్పటినుంచో తెలుగుదేశం పార్టీలో కొనసాగుతూ కార్యకర్తలకు అండగా ఉంటున్న ప్రముఖ డాక్టర్ నిమ్మల శేషయ్య టికెట్ ఇస్తే ఎన్నికల బరిలో నిల్చునేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈ నియోజకవర్గంలో బీసీల ఓట్లు కూడా గణనీయంగా ఉన్నాయి. ఆయన తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి తమ అభ్యర్థిత్వాన్ని పరిశీలించాల్సిందిగా పలు దఫాలుగా కోరినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆయన గుజ్జనగుండ్ల సెంటర్లోని తన ప్రజా వైద్యశాల వద్ద అన్ని హంగులతో తెదేపా పార్టీ కార్యాలయాన్ని. ఏర్పాటు చేశారు. తక్కువ ఖర్చుతో పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారనే పేరు డాక్టర్ నిమ్మల శేషయ్య గత ఏడాది నుంచి గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు ఇటీవల తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు విస్తృత స్థాయిలో చేపట్టిన పలు పార్టీ కార్యక్రమాల్లో ఆయన ఉత్సాహంగా పాల్గొన్నారు. టికెట్ ఇస్తే పోటీ చేస్తానని ఆయన చెబుతున్నారు. పార్టీలో ఏ గ్రూపు లేదు, ఇలాంటి విభేదాలు ఆయనకు లేవు. ఎప్పటినుంచో పార్టీలో ఉన్న నిమ్మలకు ఈసారైనా బీసీ కార్ విషయంలో టికెట్ దక్కుతుందో లేదో చూడాలి , అదేవిధంగా ఇప్పటివరకు వైకాపాలో కొనసాగిన మాజీ ఎమ్మెల్యే పరముఖ బీసీ నేతలు తాడిశెట్టి వెంకట్రావు, తాడిశెట్టి మురళి సోదరులు కూడా వైకాపా నుంచి తెదేపాలో చేరి టికెట్ ఆశించాలనీ ప్రయత్నిస్తున్నారు. 2004లో తాడిశెట్టి వెంకట్రావు గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుంచి పోటీచేసి విజయం సాధించారు, ఈ నియోజకవర్గంలో బిసి ఓట్లు గుర్తించిన అప్పటి పిసిసి అధ్యక్షుడు దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి వ్యూహాత్మకంగా వ్యవహరించి తాడిశెట్టి వెంకట్రావు ఎంపిక చేసి బిసి కార్డుతో ఈ సెగ్మెంట్లో ఘన విజయం సాధించారు. ఇదిలా ఉండగా తాడిశెట్టి సోదరులు వెంకట్రావు,మురళి ఇద్దరూ తెదేపాలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఈ మేరకు ఇటీవల గుంటూరులో పెద్ద ఎత్తున తమ అనుచరులతో ఆత్మీయ సమావేశం నిర్వహించి తమ బలం గుంటూరు పశ్చిమ లో ఏ మాత్రం తగ్గలేదని నిరూపించుకునే ప్రయత్నం చేసి సఫలీకృతులయ్యారని తెలుస్తోంది.

## తాళ్ల చూపు గుంటూరు పశ్చిమ వైపు



మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ అనుచరుడు తాళ్ల వెంకటేష్ యాదవ్ కూడా గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో పోటీ చేసేందుకు పెద్ద ఎత్తున ప్రయత్నాలు చేస్తున్నారు. తన రాజకీయ గురువు కన్నా లక్ష్మీనారాయణ ద్వారా మాజీ ముఖ్యమంత్రి , తెదేపా అధినేత చంద్రబాబు నాయుడుని కలిసి తనకు గుంటూరు పశ్చిమ టికెట్ ఇవ్వాలని కోరినట్లు తెలిసింది. ఇప్పటికే తన అనుచరులతో ఆయన మంతనాలు సాగిస్తున్నారు. ఇటీవల గుంటూరు పార్లమెంట్ తెదేపా అభ్యర్థిగా ప్రచారంలో ఉన్న డాక్టర్ పెమసాని చంద్రశేఖర్ ను కూడా కన్నా ద్వారా కలిసినట్లు తెలిసింది. 2009లో ప్రజారాజ్యం పార్టీ తరఫున పొన్నూరు అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి తాళ్ల వెంకటేష్ పోటీ చేసి పెద్ద ఎత్తున ఓట్లు రాబట్ట గలిగారు. అదేవిధంగా 2014లో పొన్నూరు నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిపాలయ్యారు. మాజీ మంత్రి కన్నా ఎక్కడుంటే అక్కడ ఉండే తాళ్ల వెంకటేష్ ఆయనతో పాటు బిజెపికి రాజీనామా చేసి తెదేపాలో చేరారు. ప్రస్తుతం గుంటూరు టికెట్ కోసం ప్రయత్నిస్తున్నారు. టికెట్ దక్కుతుందనే ధీమాలో ఆయన ఉన్నారు. గత రెండు రోజుల నుంచి తెదేపా తరఫున పోటీలో ఉన్నట్లు మరో కొత్త బీసీ మహిళ పేరు తెర మీదికి వచ్చింది. గల్లా మాధవి పేరున గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు వెలిశాయి. ఈమె పేరు కూడా పరిస్థితులలో ఉన్నట్లు కొంతమంది తెదేపా నాయకులు చెబుతున్నారు. ఇటీవల చంద్రబాబును కలిసి గుంటూరు పశ్చిమ సెగ్మెంట్ బిసి మహిళకు ఇచ్చే పక్షంలో తన పేరు పరిశీలించాలని ఆమె కోరినట్లు తెలుస్తోంది. వైకాపా ఇప్పటికే బీసీ సామాజిక వర్గానికి చెందిన రాష్ట్ర మంత్రి విడుదల రజిని పేరు ప్రకటించిన నేపథ్యంలో తన పేరును గుంటూరు పశ్చిమ కు పరిశీలించాలని ఆమె కోరినట్లు సమాచారం. ఇక బిజెపి నుంచి యాదవ సామాజిక వర్గానికి చెందిన మాగంటి సుధాకర్ యాదవ్ ప్రయత్నిస్తున్నారు. ఒకవేళ బిజెపి, తెదేపా మధ్య పొత్తు ఉంటే బిజెపి గుంటూరు పశ్చిమ సీటు అడిగే అవకాశం కూడా ఉందంటున్నారు.

## టికెట్ దక్కితే పోటీ చేయడానికి బోనబోయిన సిద్ధం.



గుంటూరు పశ్చిమ నియోజకవర్గాన్ని పొత్తులో. భాగంగా కోరాలని జనసేన పార్టీ ఆలోచిస్తుంది. ఇప్పటికే జిల్లా జనసేన నాయకులు. గుంటూరు పశ్చిమ టిక్కెట్ జనసేన కు దక్కేలా చూడాలని పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ను పలువురు నేతలు కోరినట్లు తెలుస్తోంది. అందులో భాగంగా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కు అత్యంత సహితుడు బిసి నేత బోనబోయిన శ్రీనివాస యాదవ్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఒకవేళ ఈ సీటును తెదేపా జనసేనకు వదిలేస్తే బోనబోయినకు టికెట్ దక్కినట్లేనని. ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో గుంటూరు పార్లమెంట్ నుంచి జనసేన అభ్యర్థిగా బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ పోటీ చేసి అధిక సంఖ్యలో ఓట్లు సాధించి పార్టీలో మంచి గుర్తింపు పొందారు. పవన్ కళ్యాణ్ కార్యక్రమాలను కోస్తా జిల్లాల్లో నిర్వహించడంలో బోనబోయిన క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు. పలు సభల్లో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ లాంటి నేతలు అసెంబ్లీలో ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పడం విశేషం. పొత్తు ధర్మంలో భాగంగా తెదేపా నేతలతో కలిసి జనసేన నేతలు నిర్వహించిన పలు కార్యక్రమాలకు బోనబోయిన నాయకత్వం వహించటం విశేషం. అదేవిధంగా మంగళగిరిలో బలమైన చేనేత వర్గానికి చెందిన చిల్లపల్లి శ్రీనివాసరావు జనసేన లో యాక్టివ్ గా పని చేస్తున్నారు.జనసేన నేతలతో కలిసి పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

## గుంటూరు పశ్చిమ నియోజకవర్గం టీడీపీ అభ్యర్థిగా గల్లా మాధవి..

మరి కొన్ని గంటల్లో అధికారిక ప్రకటన వెలువడే అవకాశం... ఇప్పటికే గ్రౌండ్ వర్క్ ప్రారంభించిన గల్లా టీం..బీసీ వర్గానికి చెందిన ఇద్దరు మహిళలు ఢీ అంటే ఢీ గా పోటీకి సంసిద్ధం...రాత్రికి రాత్రి ఫోటోలు లేకుండా గుంటూరు నగరంలో వెలిసిన ఫ్లెక్సీలు.. ఇప్పటికే పశ్చిమ నియోజకవర్గం సీటు కోసం ఎదురు చూస్తున్న ఆశావాహులకు ఎదురు దెబ్బ.. అనుహ్యంగా తెరమీదకు కొత్త వ్యక్తులు రావడంతో పార్టీ క్యాడర్‌లో నిరుత్సాహం...



## శైవ క్షేత్రంలో మేకతోటి సుచరిత ప్రత్యేక పూజలు



తుళ్లూరు మేజర్ న్యూస్ : రాజధాని అమరావతిలో తాళాయపాలెం శైవ క్షేత్రంలో తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త పత్తిపాడు ఎమ్మెల్యే మాజీ హోం మంత్రి మేకతోటి సుచరిత ప్రత్యేక పూజలు నిర్వహించారు మంగళవారం శైవ క్షేత్ర పీఠాధిపతి శివ స్వామి ఆమెను సాదరంగా ఆహ్వానించారు దుశలువతో ఆమెను సత్కరించారు అనంతరం దేవదేవుడైన శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన పిమ్మట ఆమెను ఆశీర్వదించారు రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రజలు ఆయురారోగ్యాలతో జీవించాలని దేవుని వేడుకున్నట్లు సుచరిత వెల్లడించారు తుళ్లూరు మండల వైసిపి వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర వెంకట శివారెడ్డి స్థానిక వైసీపీ నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆమె వెంట ఉన్నారు.

## కొల్లిపరలో మినీ మార్కెట్ యార్డ్ ఏర్పాటుకు చర్యలు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : 2023 ఫిబ్రవరి 28 వ తేదిన తెనాలి మార్కెట్ట్ యార్డులో వైయస్సార్ రైతు భరోసా కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి  కొల్లిపర రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను స్టోర్ చేసుకోవడానికి, మార్కెటింగ్ చేసుకోవడానికి కొల్లిపర నందు ఒక మినీ మార్కెట్ యార్డు ఏర్పాటుకు విన్నవించుకోవడం జరిగింది. అక్కడే వున్న జిల్లా కలెక్టర్ కు మార్కెట్ యార్డు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించడం జరిగింది. సబ్ కలెక్టర్ తెనాలి అధ్యక్షతన భూమి కొనుగోలుకు కమిటీని జిల్లా కలెక్టర్  నియమించడం జరిగింది. కొల్లిపర సమీపంలో మార్కెట్ యార్డు నిర్మాణానికి అవసరమైన భూమికి సంబంధించి భూ యజమానులతో చర్చలు జరపడం జరిగింది. ఇందుకు సంబంధించి సబ్ రిజిస్ట్రార్  వారు భూమి మార్కెట్ విలువను ప్రతిపాదించడం జరిగింది. ఆ మేరకు ఈ రోజు కొల్లిపర లో మార్కెట్ యార్డు నిర్మాణానికి 4 ఎకరాల 21 సెంట్ల ప్రైవేటు భూమి కొనుగోలుకు సంబంధించి భూ యజమానులతో కలక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షతన  కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో భూ యజమానులు  తమ భూములను సబ్ రిజిస్ట్రార్ వారు ప్రతిపాదించిన మార్కెట్ రేటుకు అమ్మకానికి అంగీకరించడం జరిగింది. అనంతరం భూ యజమానులకు పైకం చెల్లించిన వెంటనే మార్కెట్ యార్డు నిర్మాణానికి వేగవంతమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా సూచించడం జరిగింది. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్ , మార్కెటింగ్ ఏడి రాజబాబు , కలక్టరేట్ ఏ.ఓ జానకి , భూ యజమానులు పాల్గొన్నారు.

## అనుమర్లపూడి గ్రామ టిడిపి ప్రధాన కార్యదర్శి మృతి



పెదకాకాని మేజర్ న్యూస్ :పెదకాకాని మండలం అనుమర్లపూడి గ్రామం పార్టీ ప్రధాన కార్యదర్శి బోదులూరి విష్ణు సారధి  మంగళవారం తెల్లరుజామున గుండెపోటుతో మరణించారు . ఈ విషయం తెలుసుకొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు సంగం డైరి చైర్మన్  ధూళిపాళ్ళ నరేంద్రకుమార్  వారి ఇంటికి వెళ్లి ప్రార్థవ దేహాన్ని సందర్శించి పూలు మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు . వారి కుటుంబ సభ్యలను ఓదార్చినారు. వారి కుటుంబ సభ్యులకు పార్టీ ఎల్లపుడు అండగా ఉంటుంది అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు

## క్రికెటర్ హనుమ విహారికి మంత్రి రోజా క్షమాపణలు చెప్పాలి - కోవెలమూడి రవీంద్ర

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : హనుమ విహారికి మంత్రి రోజా క్షమాపణలు చెప్పి అతనికి తిరిగి కెప్టెన్సీ ఇచ్చి రాష్ట్ర క్రీడాభివృద్ధికి తోడ్పడాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర డిమాండ్ చేసారు. మంగళవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రికెట్ టీంలో 17 వ స్థానంలో వున్న వైకాపానేత కుమారుడిని తెలుగు తేజం, టీం ఇండియా టెస్ట్ స్పెషలిస్ట్ హనుమ విహారి మందలించాడనే కారణంతో అతన్ని ఆంధ్రా రంజీ కెప్టెన్సీ బాధ్యతల నుంచి వైదొలగేలా ఒత్తిడి చేసి ఆంధ్ర క్రికెట్ అసోషియేషన్. తనకు జరిగిన అన్యాయానికి మనస్తాపం చెందిన హనుమ విహారీ



ఇకపై తాను ఆంధ్ర టీం కు ఆడను అని సోషల్ మీడియా ప్లాట్ ఫాం ఎక్స్ లో పోస్ట్ చేశారు. ఆంధ్ర క్రికెట్ అసోషియేషన్ రాజకీయ ఒత్తిడికి గురై రాష్ట్రానికి ప్రతిష్ఠ తెచ్చే విహారి పట్ల అనుసరించిన విధానం సరైనది కాదని క్రికెట్ అభిమానులు అందరూ వ్యాఖ్యానిస్తున్నారు. జగన్ రెడ్డి పాలనలో క్రీడా వ్యవస్థను నీరు కారుస్తున్నారు. క్రీడాభివృద్ధికి 56 నెలల పాలనలో చేసింది ఏమీ లేదు. దీనిపై యువతలో వ్యతిరేఖత ఎక్కువ అయ్యింది. రానున్న ఎన్నికల్లో లబ్ధిపొందడానికి ఆడదాం ఆంధ్ర పేరుతో జగన్ రెడ్డి ప్రచార ఆర్భాటం చేశారు. నాశిరకం క్రీడా వస్తువులు ఇచ్చారు. అందులోనూ అవినీతే. జగన్ ప్రభుత్వం క్రీడాకారుల భవిష్యత్తుతో ఆడుకుంటుంది. ఆంధ్రప్రదేశ్ ప్రతిష్ఠను దిగజార్చుతున్నది. మేటి క్రీడాకారులను పొరుగు రాష్ట్రాలకు తరిమేస్తుంది. పెట్టుబడులు పొరుగు రాష్ట్రాలకు తరిమేసి నిరుద్యోగం పెంచారు. అలాగే మేటి క్రీడాకారుడు అయిన విహారిని పొరుగు రాష్ట్రానికి వెళ్లే విధంగా అనుచిత చర్యలను చేపడుతుంది.

## మరుగుదొడ్ల సైకిల్ స్టాండ్‌లకు టెండర్లు



గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు నగరపాలక సంస్థకు చెందిన మార్కెట్లు, మరుగుదొడ్లు, సైకిల్ స్టాండ్ లకు సంబధించి ఏప్రిల్ 1, 2024 నుండి మార్చి31, 2025 వరకు లీజు నిర్వహించుకోవడానికి నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు మంగళవారం నగరపాలక సంస్థ ట్రావెలర్స్ బంగ్లాలో సీల్డ్ టెండర్  బహిరంగ వేలంను నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ టి.వెంకట క్రిష్ణయ్య రెవెన్యూ అధికారులతో కలిసి నిర్వహించారు.  ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థకు చెందిన 19 ప్రాంతాల్లోని మరుగుదొడ్లు, సైకిల్ స్టాండ్ లు, మార్కెట్లకు సీల్డ్ టెండర్ మరియు బహిరంగ వేలం చేపట్టగా 13 ప్రాంతాల్లో టెండర్ దార్లు పాల్గొని టెండర్ దాఖలు చేశారని, మరో 6 ప్రాంతాల్లో టెండర్ దాఖలు చేయాలేదని తెలిపారు. టెండర్ ల్లో ఆర్.టి.సి. బస్ స్టాండ్ ఎదురుగా ఉన్న డాక్టర్ కొల్లి శారద మార్కెట్ లో ఆశీలు రుసుం వసూళ్లకు అత్యధికంగా రూ.65, 00,999, గాంధీపార్క్ మరుగుదొడ్ల వద్ద రుసుం వసూళ్లకు అత్యధికంగా రూ.32,85, 000కు టెండర్ దార్లు బిడ్ లు దాఖలు చేశారని తెలిపారు. తదుపరి కమిషనర్ అనుమతి, స్థాయి సంఘం ఆమోదం మేరకు తదుపరి చర్యలు ఉంటాయని తెలిపారు. కొల్లి శారద హోల్ సేల్ కూరగాయల మార్కెట్ లో ఆశీలు, గాంధీ పార్క్ మరుగుదొడ్లకు, విజ్ఞాన మందిరం రోడ్డులోని మరుగుదొడ్లు, వెన్ లాక్ మార్కెట్ సెల్లార్ లోని సైకిల్ స్టాండ్, పాలఆసుపత్రి వద్ద కూరగాయల మార్కెట్ లో రుసుం వసూళ్లు, పచ్చగడ్డి మార్కెట్, అరండల్ పేట మెయిన్ రోడ్ తహసీల్దార్ వద్ద మరుగుదొడ్లు, నాజ్ సెంటర్ వద్ద మరుగుదొడ్లు, గాంధీ పార్క్‌లో క్యాంటీన్, బండ్ల బజార్ మరుగు దొడ్లు, కృష్ణా పిక్చర్ ప్యాలెస్ వద్ద మరుగుదొడ్లు, ఎన్.టి.ఆర్. బస్టాండ్ వద్ద మరుగుదొడ్లు, డాక్టర్ కొల్లి శారద కూరగాయల మార్కెట్ మరుగుదొడ్ల నిర్వహణకు టెండర్ దార్లు పాల్గొన్నారని తెలిపారు. పాల ఆసుపత్రి దగ్గర మరుగుదొడ్లకు, నగరంలోని 6 ప్రాంతాల్లో ఉన్న నమ్మా టాయ్ లెట్స్, గాంధీ పార్క్ లోపల పార్కింగ్, సండ్రీస్ మార్కెట్, రంజాన్ పండుగ సమయంలో రెడ్ ట్యాంక్ స్థలం తాత్కాలిక ఆక్రమణ ఫీజు రెండు ప్రాంతాల్లో టెండర్ లో ఎవ్వరూ పాల్గొనలేదని, కమిషనర్ ఉత్తర్వులు మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు సాంబశివరావు, బాలాజీబాష, రెహ్మాన్, రెవెన్యూ సెక్షన్ సూపరిండెంట్ వెంకటరామయ్య, ఆర్.ఐ.లు తదితరులు పాల్గొన్నారు.

## సేవకు రాజకీయాలే మార్గం కాదు - టిడిపి నాయకులు డాక్టర్ పెమ్మసాని

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో: తెనాలి నగరంలోని రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటుచేసిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమానికి టిడిపి నాయకులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భం గా పెమ్మసాని మాట్లాడుతూ ప్రజాసేవ చేయాలంటే నేడు రాజకీయాలే మార్గం కాదని, రోటరీ క్లబ్ ద్వారా కుల, మతాలకు అతీతంగా ఎలాంటి స్వార్థం లేకుండా జరుగుతున్న సేవా కార్యక్రమా లను చూస్తే అర్థమవుతుందని అన్నారు. కుట్టు మిషన్లు, స్కాలర్ షిప్‌లు, విద్యార్థులకు సహాయ సహకారాలు అందించడం వంటి ఎన్నో సేవా కార్య క్రమాలను ఒక రోటరీ క్లబ్ లోనే చూస్తుంటామని తెలిపారు. ఆర్టీసీ కార్మికుల యూనియన్, పలు ఆసుపత్రి వర్గాలకు ఈ ప్రభుత్వం వల్ల ఎదుం ˇవుతున్న సమస్యలు ఈ సందర్భంగా తన దృష్టికి వచ్చాయని చెప్పారు. ఎక్కడికి వెళ్లినా ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ బిల్లులు పెండింగ్ సమస్యలే ఉంటున్నా యన్నారు. కేవలం ఒక్క ఛాన్స్ అన్నమాటకు కట్టుబడి ఓట్లు వేసిన నేటి ఓటర్లకు ఈ ప్రభుత్వం చుక్కలు చూపిస్తుందని, ఈసారి ప్రజలు ఇచ్చే తీర్పు ఈ ప్రభుత్వానికి చెంపపెట్టులా ఉండాలని సూచించారు. ఈ జగన్ ప్రభుత్వం మరో 15 ఏళ్ల కనపడదు అన్న నమ్మకం ఉంటేనే ఏ పారిశ్రామికవేత్తలైనా పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తారని, కానీ ఈ ప్రభుత్వం పరిశ్రమలను ఆహ్వా నించలేని నిస్తేజంలో ఉంది కాబట్టే పారిశ్రామి కవేత్తలు కూడా వెనుకడుగు వేస్తున్నారని వివరించారు. చాలామంది నా ఒక్క ఓటు వేయకపోతే ఏముందిలే అనుకొని ఇంటి నుంచి బయటకు రావడంలేదని, అలాంటి ఎన్నో ఓట్లు ఆగిపోవడం వల్లే గతంలో తెలంగాణలో 40% పైగా ఓట్లు ఆగిపోయాయి అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం అధ్యక్షులు పావులూరు రాంబాబు, కార్యదర్శి నెల్లూరు వెంకటేశ్వరరావు, ట్రెజరర్ కేఎల్ జగదీశ్వరరావుతో పాటు రైస్ మిల్లర్స్, మోటార్స్, రైతు సంఘం, గోల్డ్ మర్చంట్స్, బిల్డర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నేటికీ 36వ రోజుకు చేరుకుంది

దుగ్గిరాల ,మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆధ్వర్యంలో దుగ్గిరాల రైలు పేట లో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ కొనసాగుతుంది. దీనిలో భాగంగా మంగళవారం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ దివంగత జంపాల కృష్ణారావు జ్ఞాపకార్థం మేనల్లుడు కళ్యాణ్ రాజీవ్ తులసి ప్రతిమ దంపతులు



గుంటూరు పశ్చిమ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు ఉయ్యూరు శ్రీనివాసరావు సహకారంతో 36వ రోజు ప్రత్యేకంగా భోజనాన్ని నిరుపేదలకు అందజేశారు. స్వీటు గారే వెజిటబుల్ బిర్యానీ కుర్మాతోపాటు పెరుగు అన్నము అందజేశారు. నిత్యం వందలాదిగా నిరుపేదల హాజరై ఉచితంగా భోజనాన్ని ఆదరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నిమ్మగడ్డ నాని జంపాల రాజేశ్వరి. రవి ,చంటి  తో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అమరావతి రాజధాని రైతుల, అసైన్డ్ రైతుల పెండింగ్ కౌలు వెంటనే చెల్లించాలి



తుళ్లూరు మేజర్ న్యూస్ : 2023 మే నెలలో అమరావతి రాజధాని రైతులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన వార్షిక కవులును 10 నెలలు గడుస్తున్నా ఇదిగో , అదిగో చెల్లిస్తున్నాం అంటూ కాలయాపన చేయడం తప్పు నేటి వరకు రైతులకు కౌలు చెల్లించకపోవడం, అమరావతి రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ కక్ష సాధింపు చర్యల్లో భాగమేనని, ఈప్పటికైనా అమరావతి రైతుల పట్ల కక్ష సాధింపు చర్యలు మానుకొని రాజధాని రైతుల కు, అసైన్డ్ రైతులకు చెల్లించాల్సిన వార్షిక కౌలును తక్షణం చెల్లించేలా రాష్ట్ర ప్రభుత్వం, సి ఆర్ డి ఏ అధికా రులు చర్యలుతీసుకోవాలని సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి మంగళవారం నాడు డిమాండ్ చేశారుఅసైన్డ్ రైతుల కు కౌలు చెల్లించి మూడు సంవత్సరాలు కావస్తుందని వారుఏం పాపం చేశారని వారి పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఇంత దుర్మార్గంగా వ్యవహరిస్తుందని రవి ప్రశ్నించారు సిఐడి కేసుల పేరుతో అసైన్డ్ రైతుల కవులు చెల్లించకుండా వారిని అప్పులు పాలు చేసిందని అన్నారురాజధాని రైతుల వార్షిక కౌలు చెల్లింపు నిమిత్తం 240 కోట్లు విడుదల చేసామంటూ సి ఆర్ డి ఏ కమిషనర్ ఆర్భాటపు ప్రకటనలు చేయడం తప్ప, రైతుల అకౌంట్ల లో రూపాయి జమ చేసిన ది లేదని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వము అధికారులు ఉత్త మాటలు చెప్పడం మాని తక్షణం అమరావతి రాజధాని రైతుల , అసైన్డ్ రైతుల కవులు చెల్లింపు కు చర్యలు చేపట్టకపోతే సి ఆర్ డి ఏ కార్యాలయం వద్ద రైతులను సమీకరించి సిపిఎం పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకుంటుందని రవి హెచ్చరించారు.

# రైతుల డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం అంగీకరించాలి

పెదకాకాని మేజర్ న్యూస్ : దేశానికి అన్నం పెట్టే రైతన్నల న్యాయపరమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం అంగీకరించే వరకు రైతు ఉద్యమం కొనసాగుతూ ఉంటుందని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సూర్యనారాయణ రావు పేర్కొన్నారు పెదకాకాని సెంటర్లో సంయుక్త కిసాన్ మోర్చా కార్మిక సంఘాల పిలుపుమేరకు రైతు కార్మిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన సూర్యనారాయణ మాట్లాడుతూ 26 నుంచి 29 వరకు ప్రపంచ వాణిద్య సంస్థతో కేంద్ర ప్రభుత్వ ఒప్పందాలను కుదురుచుకోవడాన్ని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా జాతీయ రహదారిపై నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఆహార భద్రతకు, రైతు పంటల కొనుగోలు సంస్థలు దెబ్బతినే పరిస్థితి ఉందన్నారు. యావత్ దేశ ప్రజలకు నిత్యవసర వస్తువుల ధరలో విపరీతంగా పెరుగుతూ దెబ్బతీసే విధంగా ఒప్పందం జరుగుతుందన్నారు. రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జమలయ్య మాట్లాడుతూ ఢిల్లీ సరిహద్దు రైతు



ఉద్యమానికి అందరూ మద్దతు తెలపాలన్నారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిపై విచక్షణ రహితంగా దాడులు చేసి ధ్వంసం చేయడం దుర్మార్గమన్నారు. మద్దతు ధరలు చట్టం చేస్తామని, రైతుకు రెట్టింపు ఆదాయం చేస్తానని హామీ ఇచ్చిన నరేంద్ర మోడీ దీనికి భిన్నంగా దొడ్డిదారిన పార్లమెంట్లో 175 దారుణమైన చట్టాన్ని చేసి వ్యవసాయ, కార్మిక సంఘాలను దెబ్బతీసే విధంగా తీసుకురావడం జరిగిందన్నారు. అనంతరం పెదకాకాని గ్రామం సెంటర్ నుండి జాతీయ రహదారి వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రైతు సంఘాల సమన్వయ సమితి జిల్లా నాయకులు అజయ్, సిఐటియు జిల్లా నాయకులు నళినీకాంత్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి హనుమంతరావు ఏఐటీ యూసీ జిల్లా నాయకులు పుప్పాల సత్యనా రాయణ,సత్యానందం, రైతు కూలీ సంఘం నాయకులు భాస్కర్ రావు,నాగేశ్వరరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కిసాన్ ఫెడరేషన్ నాయకులు, శ్రీధర్ రావు,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి, అప్పారావు,రాష్ట్ర ఆవాజ్ కార్యదర్శి మహమ్మద్ షష్టి, ఏ ఐ ఎఫ్ టి యు నాయకులు కోటయ్య, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు జంగాల చైతన్య, ఏఐటీయూ సి జిల్లా కార్యదర్శి అరుణ కుమార్, వ్యవసాయ కార్మిక జిల్లా అధ్యక్షురాలు కోటేశ్వరి,ప్రసాద్ రెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి,జిల్లా కార్యదర్శి పచ్చల శివాజీ, రెంటాల కుమారి, డేవిడ్ రాజు, సత్యనారాయణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదంలో నష్టపోయిన పసుపు రైతుల రిలే నిరాహార దీక్షలు




దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల రైలు పేట లోని శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ లో జరిగిన అగ్నిప్రమాదంలో నష్టపోయిన పసుపు రైతుల రిలే నిరాహార దీక్షలు మార్చి ఒకటో తేదీ నుండి దుగ్గి రాల తాసిల్దార్ కార్యాలయం ఎదుట ప్రారంభించ డం జరుగుతుందని రాష్ట్ర పసుపు రైతు సంఘం కన్వీనర్ జొన్న శివశంకర్ తెలిపారు. మంగళవారం దుగ్గిరాల పార్టీ కార్యాలయంలో జిల్లా మండల రైతు నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ కోల్డ్ స్టోరేజ్ లో ప్రమాదం జరిగి 38 రోజులు గడుస్తున్నప్పటికీ ఇంతవరకు ఎటువంటి సమాచారం రైతులకు తెలి యపరచ లేదన్నారు. గత ఏడాది. 2023 జనవరి నుండి ఈ ఏడాది 20 24 జనవరి వరకు నెలల వారిగాబయటకు వెళ్లిన. పసుపు బస్తాలకు గేట్ పాసులు తక్షణమే రైతులు అందించాలని డిమాండ్ చేశారు .కాలాతీతం ఆవ్వటం వలన కోల్డ్ స్టోరేజ్ యాజమాని రైతన్న లను మోసం చేయడానికనే అవకాశం ఉంద న్నారు. దీనితోపాటు పలు అవకతవకలకు పాల్పడే అవకాశం కూడా మెండుగా ఉందని శివశంకర్ అన్నారు. రైతుల నిరాహార దీక్షలకు రైతు సంఘం నాయకులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల రైతు సంఘం కార్యదర్శి యార్లగడ్డ బ్రహ్మేశ్వరరావు ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జెట్టి బాలరాజు ,కౌలు రైతు సంఘం మండల అధ్యక్షులు అమ్మిరెడ్డి ,రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదులకు అండగా ఉంటాం - డాక్టర్ పెమ్మసాని

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : న్యాయం కోసం పోరాడే అడ్వకేట్లకు అండగా ఉంటామని టిడిపి నాయకులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. పెమ్మసానిని స్థానిక టిడిపి కార్యాలయంలో గుంటూరు బార్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా భూ హక్కు చట్టంపై తనకు అవగాహన ఉందని, త్వరలో న్యాయవాదులందరితో ఆయన ప్రత్యేకంగా సమావేశం అవుతానని తెలిపారు. కాగా భూమి హక్కుల యాజమాన్య చట్టం వల్ల ఆస్తి హక్కులకు



భంగం వాటిల్లే అవకాశం ఉందని న్యాయవాదులు చెప్పారు. రాజకీయ జోక్యం లేకుం టే ప్రజలు అవస్థల పాలవుతారని, భూ హక్కు చట్టంపై గడిచిన రెండున్నర నెలలుగా పోరాటం చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు సిహెచ్ రవీంద్రబాబు, కొల్లి శంకర్రావు, జనరల్ సెక్రటరీ వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సహాయం అభినందనీయం



పెదకాకాని మేజర్ న్యూస్ :భావి భారత విద్యార్థుల విద్యాభివృద్ధికి సహాయం అందించడం అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి బలిరాం నాయక్ పేర్కొన్నారు మంగళవారం మండల పరిధిలోని నంబూరు గ్రామం లోని పెదకాకాని మండల పరిషత్ ప్రైమరీ ఉర్దూ పాఠశాలలో గుంటూరు జిల్లా వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ సయ్యద్ సుభాని పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థిని, విద్యార్థులకు బోజనం ప్లేట్లు, గ్లాసులు అందజేశారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బలిరాం మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల కనీస అవసరాల కొరతను గమనించిన సయ్యద్ సుభాని తన వంతు సహకారం సహాయం అందించటం సంతోషంగా ఉందని ప్రతి ఒక్కరూ తమ చుట్టుపక్కల ఉన్న విద్యార్థుల విద్యాభివృద్ధికి సహాయం అందిస్తే నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దబడతారని అన్నారు విద్యార్థులలో దేశభక్తిని కలిగించడానికి దేశ నాయకుల పట్ల గౌరవం పెరిగే విధంగా పాఠశాలలు జాతీయ నాయకుల చిత్రపటాలను కూడా సయ్యద్ సుభాని అందజేశారని అన్నారు ఈ సంధర్భంగా సుభాని మాట్లాడుతూ నాడు నేడు క్రింద ఇప్పటి వరకు షుమారు 20,లక్షలు తో స్కూల్ అభివృద్ధి చేయడం జరిగిందని గతంలో లేని అభివృద్ధి కరోనా వైరస్ వలన రాష్ట్రం రెండు సంవత్సరాలు ఇబ్బంది లో ఉన్న నాడు నేడు కార్యాక్రమంతో షుమారు 20 లక్షల తో అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మరియు శాసన సభ్యులు కిలారి వెంకట రోశయ్య కు దక్కుతుందన్నారు వారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నట్లు అన్నారు తల్లి తండ్రులను ఉద్దేశించి పిల్లలను సాయంత్రం స్కూల్ నుండి ఇంటికి వచ్చిన తరువాత ఒక్క గంట హోంవర్క్ మరియు చదివించె బాధ్యతలు తీసుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షేక్ కరిమున్నీ సా ఉపాధ్యాయురాలు సయ్యద్ షహజాది, సి.ఆర్.పి ప్రసన్న ,వైసీపీ నాయకు లు షేక్ ఇస్మాయిల్, యం.డి బురాహానుద్దీన్ మరియు పేరంట్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# టీడీపీ గెలుపే లక్ష్యంగా పని చేద్దాం : మొహమ్మద్ నసీర్



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : గుంటూరు జిల్లా పార్టీ కార్యాలయంలో గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జ్ మొహమ్మద్ నసీర్ గారి ఆధ్వర్యంలో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది అనంతరం బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ క్యాలెండరు, బాగ్స్ ని ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముక్యులు టీడీపీ రాష్ట్ర నాయకులు దాసరి రాజా మాస్టర్ గారు , మద్దిరాల మ్యాణి గారు, చిట్టబత్తిన చిట్టి బాబు, జాగర్ల ముడి శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా నసీర్ గారు మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అందరూ ఎన్నికలకు సంసిద్ధం కావాలని క్షేత్ర స్థాయిలో గుంటూరు తూర్పులో అభివృద్ధి కుంటు పడింది..తూర్పు లో గంజాయి ఎక్కువుగా ప్రబలుళ్ళుతుంది.రోడ్లు గుంతలమయంఉన్నాయని తూర్పులో యువత గంజాయి మొత్తులో తిరుగుతుంటే రోడ్లపైకి ప్రజలు రావటానికి బయ బ్రాంతులకు గురఅవుతున్నాని గుంటూరు కార్పొరేషన్ కమిషన్ల కార్పొరేషన్ గా తయారైందని చంద్రబాబు రాష్ట్ర ప్రజలకోసం తలపెట్టిన బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ ప్రోగ్రామ్ ని ప్రజల్లోకి తీసుకెల్లాలని తూర్పు శాసన సభ్యుడు ముస్తఫా ని ఎందుకు ఎన్నుకున్నామ అని తూర్పు ప్రజలు గగ్గోలు పెడుతున్నాని రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు దిశగా క్షేత్ర స్థాయిలో కృషి చేద్దామని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో టీడీపీ కార్పొరేటర్లు ముప్పవరపు భారతి, యల్లవుల అశోక్, శ్రీను నాయక్, కొనకళ్ల సత్యం, వేములకొండ శ్రీనివాస్, యర్రగొపు నాగేశ్వరావు, గుడిమెట్లే దయారత్నం, విజయ లక్ష్మి , వజ్జా లక్ష్మి, నాయుడు మల్లికా, మహంకాళీ నరసింహరావు, గోళ్ళ ప్రభాకర్, హఫీజ్, అన్వర్,బత్తిన శంకర్,జమీర్,ఆంజనేయ ప్రసాద్, మల్లెంపూడి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# జనసేన గెలుపే లక్ష్యంగా నిత్యం ప్రజలతోనే జీవనం





**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** నిత్యం ప్రజలతో ఉంటూ జనసేన పార్టీని ప్రజల్లోకి తీసుకువెళ్తూ పార్టీ బలోపేతం కోసం జనసేన నాయకులు మాదివాడ వెంకట కృష్ణ (క్రిస్టియన్) అహర్నిసలు కృషి చేస్తున్నారు. వైసిపి పార్టీని విడి జనసేనలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సమక్షంలో కండువా కప్పుకున్న వెంకట కృష్ణ ఆ నాటి నుండి నేటి వరకు నిత్యం ప్రజలతో మమేకమవుతూ గ్రామ స్థాయి నుండి పార్టీ అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేస్తున్నారు. యానాదులకు దుప్పట్లు, దుస్తులు పంపిణీ దగ్గర నుండి అనారోగ్య, అగ్ని ప్రమాద బాధితులకు తన వంతు సహకారం అందిస్తూ మీకు ఏ కష్టం వచ్చినా తోడుగా నేనున్నానంటూ వారి వెన్ను తట్టి చెబుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. నియోజకవర్గంలో మోగా వైద్య శిబిరం నిర్వహించి 2 వేల మంది రోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి 600 మందికి కళ్ళజోళ్ళ పంపిణీ వెంకట కృష్ణ చేశారు. కోడూరు మండలంలోని వేణుగోపాలపురం నుండి ఉల్లిపాలెం వరకు ఉన్న రహదారి శిధిలావ్యవస్థకు చేరి కనీసం ద్విచక్ర వాహనం సైతం వెళ్ళేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న తరుణంలో ప్రజల సాదక బాదకాలను గమనించిన వెంకట కృష్ణ, తన దృష్టికి వచ్చినదే తడువుగా రహదారికి మరమత్తులు నిర్వహించి అభివృద్ధి చేసి రెండు గ్రామాల ప్రజల రాకపోకలకు అంతరాయం లేకుండా చేశారు. వీటితో పాటు వృద్ధాశ్రమంలోని వృద్దులకు అన్నసంతర్పణ, వస్త్ర దానం వంటి కార్యక్రమాలు నిర్వహించడం, నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పాస్టర్లకు నూతన వస్త్రాలు బహుకరించడం, తిరునాళ్ళలో భక్తులకు పులిహోర, మజ్జిగ వంటి కార్యక్రమాలు నిర్వహించడం వంటివి



చేస్తూ, ప్లాస్టిక్‌ను నిషేదించే కార్యక్రమంలో భాగంగా జనసేన గుర్తు అయిన గాజు గ్లాసు గుర్తును ముద్రించి కవర్లు పంపిణీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపునందుకున్న మాదివాడ వెంకట కృష్ణ సేవే లక్ష్యంగా ప్రజలకు సేవలందిస్తూ ప్రతి రోజు ప్రజలతోనే మమేకమవుతూ పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారు.



### టీడీపీ - జనసేన ఉమ్మడిగా నిర్వహించబోయే...

# భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి

### యార్లగడ్డ వెంకట్రావు పిలుపు



**గన్నవరం, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ :** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు, ఈ రోజు తాడేపల్లిగూడెం సమీపంలోని ప్రత్తిపాడు గ్రామంలో టి.డి.పి, మిత్రపక్షమైన జనసేన పార్టీ భారీ బహిరంగ సభను నిర్వహించనుందని, ఈ సభకు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ హాజరవుతారని, గన్నవరం నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున ఈ భారీ భహిరంగ సభకు హాజరుకావాలని యార్లగడ్డ వెంకట్రావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలనే లక్ష్యంతో ఇరు పార్టీల శ్రేణుల మధ్య మరింత సమన్వయం అవసరమని చెప్పారు. టీడీపీ, జేఎస్పీల మధ్య సమన్వయం మెరుగ్గా ఉండటాన్ని జీర్ణించుకోలేక మిత్రపక్షాల మధ్య చిచ్చు పెట్టేందుకు వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. వైఎస్ఆర్‌సిపి తప్పుడు ప్రచారాన్ని మనం సమర్థవంతంగా ఎదుర్కోవాలి అని చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రెండు పార్టీలు చేతులు కలిపాయని, ఈ విషయాన్ని టీడీపీ, జేఎస్పీ కార్యకర్తలు మరచిపోవద్దని పునరుద్ఘాటించారు. ఇరు పార్టీల అధినేతలు నిర్ణయం తీసుకుని ఉమ్మడి మేనిఫెస్టోను ప్రకటిస్తారని చెప్పారు. వైఎస్ఆర్‌సి పాలన నియంతృత్వ పాలనగా అభివర్ణించిన ఆయన, గత ఐదేళ్లలో అన్ని వర్గాల ప్రజలు ఏదో ఒక రూపంలో ఇబ్బందులు పడ్డారని అన్నారు. దౌర్జన్యాలపై వైఎస్సార్‌సీ ప్రభుత్వాన్ని ఎదిరించే వారు అణచివేతకు గురవుతున్నారని, అణచివేత పాలనలో బాధితులు కూడా టీడీపీ-జేఎస్పీ సమావేశానికి హాజరై తమ గళాన్ని వినిపించాలి అని యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. మీడియాపై ఇటీవల జరిగిన దాడులను తీవ్రంగా ఖండిస్తూ, ఎలాంటి వక్రీకరణ లేకుండా వాస్తవాలను మాత్రమే ప్రజలకు తెలియజేసే మీడియా సంస్థలకు అండగా నిలవాలని, మీడియాపై దాడులను ప్రజాస్వామ్యంపై దాడిగా యార్లగడ్డ అభివర్ణించారు. రాష్ట్రంలో రామరాజ్యం ఏర్పాటుకు టీడీపీ-జేఎస్పీ కూటమికి మద్దతు ఇవ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు రేపు తాడేపల్లిగూడెం లో జరగబోయే భారీ బహిరంగ సభలో పాల్గొని జయప్రదం చేయాలని యార్లగడ్డ వెంకట్రావు ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు.

# పార్టీ శ్రేణులు అంతా సిద్ధంగా ఉండాలి

### ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్



**చందర్లపాడు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చింతలపాడు గ్రామ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు - స్థానిక ప్రజాప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు ముఖ్యఅతిథిగా ఈ సమావేశానికి హాజరై ఎమ్మెల్సీ మాట్లాడుతూ రానున్న ఎన్నికలకు పార్టీ శ్రేణులంతా సిద్ధంగా ఉండాలి.. పెత్తందారులకు - పేదవాళ్లకు మధ్య యుద్ధం జరగబోతుంది.. మరోసారి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేసి.. ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ మోహన్ రెడ్డిని గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరు సిద్ధం కావాలి.. ప్రతి గడపకు మేలు చేశాం.. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాం.. జగనన్న పాలనలో కులం, మతం, వర్గం, రాజకీయ పార్టీలకు అతీతంగా అందరికీ మంచి చేశాం అని అన్నారు మంచి చేసిన వారిని ప్రజలు ఎప్పుడూ ఆదరిస్తారు.. సంక్షేమ పథకాలుకు అర్హులు ఎవరైనా మిగిలి ఉంటే.. మరొకసారి పరిశీలించి వారందరికీ లబ్ధి జరిగేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు స్థానికంగా డ్రైనేజ్ సమస్య.. ఇళ్ల పట్టాల పంపిణీ.. ఎస్సీ స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణం.. లాంటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం.. ప్రజలు తెలిపిన ప్రతి సమస్యను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తున్నాం అని అన్నారు గత తెలుగుదేశం ప్రభుత్వంలో అవినీతితో గ్రామాలు కునారిల్లిపోయాయి.. చింతలపాడు గ్రామంలో రూ.1.70 కోట్లతో అభివృద్ధి పనులు చేసాం.. గ్రామ సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్ర భవనం, ఎస్సీ కమ్యూనిటీ హాల్, ముస్లిం స్మశాన వాటిక ప్రహరీ గోడ, బీటి రోడ్లు ఏర్పాటు చేశాం.. మన ప్రభుత్వంలో జరిగిన మంచిని.. చేసిన అభివృద్ధిని.. అందించిన సంక్షేమాన్ని.. ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉంది.. రూ.24 కోట్లు సంక్షేమ పథకాలు ద్వారా చింతలపాడు గ్రామంలో ప్రజలకు అందించాం అని అన్నారు. తెలుగుదేశం పార్టీకి భవిష్యత్తు లేదు.. ఉనికి కాపాడుకోవడం కోసం పొత్తులు అంటూ పాకులాడుతూ చంద్రబాబు నాయుడు కుస్తీలు పడుతున్నారు.. చంద్రబాబు నాయుడును నమ్మే స్థితిలో ప్రజలు లేరు అని అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

### ముత్యాలమ్మ తల్లికి సామూహిక కుంకుమ అర్చనలు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** స్థానిక ఇంగ్లీష్పాలెం లో కొలువై ఉన్న గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లి దేవాలయం 15వ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు పూజలు అభిషేకాలు నిర్వహించారు. ముక్తేవి శేషాచార్యులు బ్రహ్మత్వంలో 108 మంది సువాసినీలచే సామూహిక కుంకుమ పూజలు, నిర్వహించారు. అనంతరం కూనపరెడ్డి శివ దుర్గాప్రసాద్ దేవాలయ నిర్వహన ధర్మ కర్త ఆధ్వర్యంలో అమ్మవారి తీర్థప్రసాదాలు వినియోగం చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారి దర్శించి పూజల్లో పాల్గొన్నారు.

### రానున్న సార్వత్రిక ఎన్నికలకు సిద్ధం

**విజయవాడ మేజర్‌న్యూస్ :** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో 175 నియోజకవర్గ ఎమ్మెల్యే,25 ఎంపీ స్థానాలకు జై భీంరావు భారత్ పార్టీ పోటీచేస్తుందని పార్టీ అధినేత హైకోర్టు ప్రముఖ న్యాయవాది జడ శ్రావణ్ కుమార్ పత్రికా ప్రకటనలో తెలిపారు. గుంటూరు జిల్లా మంగళగిరి,తాడికొండ నుండి తాను పోటీ చేస్తున్నట్లు తెలిపారు...తొలివిడతగా 61 మంది ఎమ్మెల్యే,7 ఎంపీ అభ్యర్థులను ప్రకటించారు...తనతో పాటు విజయవాడ వెస్ట్ నుండి పరసా సురేష్, పులివెందుల నుండి పూర్మరెడ్డి బాబు,విజయవాడ ఎంపీగా దాట్ల లుర్దు మేరీ,విశాఖ ఎంపీ గా నక్క నమ్మిగ్రేస్ పోటీ చేయనున్నట్లు తెలిపారు.

### జలజీవన్ మిషన్ పనులను పరిశీలించిన బీజేపీ శ్రేణులు



**నందిగామ, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్:** మండలంలోని తుర్లపాడు గ్రామం లో ప్రజా పోరు యాత్రలో పాల్గొన్న అనంతరం జలజీవన్ మిషన్ పనులను పరిశీలించారు. కాంట్రాక్టర్ ఇన్చార్జ్ రమేష్‌తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఇప్పటికే సంవత్సరం క్రితం ఇంటింటికి నల్ల (పంపు) ఇచ్చి ప్రజలకు తాగునీటి వసతిని దగ్గర చేయాలని కేంద్రం చూస్తుంది. ఎండాకాలం వచ్చేనాటికి పంపు నీరు ఇంటింటికి ఏర్పాటు చేయాలన్నారు.స్థానిక నాయకత్వం దీని మీద సరైన దృష్టి పెట్టకపోవడం వల్ల ఇంత ఆలస్యం జరిగిందని తాము భావిస్తున్నట్టు బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధికార ప్రతినిధి కేదార్నాథ్ ఒక ప్రకటనలో తెలిపారు ఇప్పటికైనా మించిపోయింది లేదని తక్షణమే గ్రామ గ్రామాన పంపు నీటి వసతులు కల్పించాలని ఆయన ఎన్టీఆర్ జిల్లా అధికార ప్రతినిధి కేదార్నాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. తక్షణమే గ్రామ గ్రామాన పంపు నీటి వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.

# ప్రజల ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా? - నేరేళ్ళ సురేష్



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : నగరంలో కలుషిత నీరు తాగి ఇప్పటికి ఐదుగురు మరణించారని , ఎంతమంది చనిపోతే పాలకులు , అధికారులు మొద్దునిద్ర వీడతారని నగర జనసేన పార్టీ అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల , పాలకుల ఉదాసీనతకు ఇంకెంతమంది బలవ్వాలంటూ ఆయన ధ్వజమెత్తారు. సోమవారం వాంతులు, విరేచనాలతో మృతి చెందిన చిన్నారి సరిత కుటుంబాన్ని ఆయన ప్రభుత్వాసుపత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డయేరియాతో చిన్నారి సరితా చనిపోతే ఆ పేద కుటుంబాన్ని పరామర్శించటానికి కమీషనర్ కు , మేయర్ కు , ఎమ్మెల్యేల కు , మంత్రి రజనీకి కాస్త సమయం కూడా లేదా అంటూ దుయ్యబట్టారు. నగరంలో డయేరియా విజృంభిస్తోందని ప్రతిపక్షాలు ఎంతగా మొత్తుకుంటున్నా నగరపాలక సంస్థ ఆరోగ్య విభాగం , వైద్య, ఆరోగ్య శాఖలు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నా యని మండిపడ్డారు. ఇవి డయేరియా కేసులు కాదంటూ సమస్యని పక్కదోవ పట్టించేందుకు ప్రయత్నం చేస్తున్నారే కానీ సమస్యను పరిష్కరిద్దామన్న ఆలోచనే పాలకులకు లేకపోవడం శోచనీ యమన్నారు. ఒకవేళ డయేరియా కాకపోయినా ప్రజలు మృత్యువాత పడుతున్నారు కదా సమస్యేమిటో కనుక్కోని పరిష్కారం చూపాలి కదా అని ప్రశ్నించారు. నగరపాలక సంస్థ వార్షిక బడ్జెట్ 1400 కోట్లుగా ఉన్నా ప్రజలకు తాగేందుకు గుక్కెడు రక్షిత మంచినీరు ఇవ్వలేని స్థితిలో నగరపాలక సంస్థ కమీషనర్ , మేయర్ , పాలక వర్గం ఉంది అంటే అంతకన్నా సిగ్గుచేటు ఇంకోటి ఉండదని నేరేళ్ళ సురేష్ విమర్శించారు. వైసీపీ నేతలకు ప్రచారయావపై ఉన్న శ్రద్ధ ప్రజల సంక్షేమం పై లేదని జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి విమర్శించారు. వైద్య ఆరోగ్య శాఖామంత్రి రజినీ ఇలాఖాలోనే ప్రజలకు ఆరోగ్య భద్రత లేక ప్రాణాలు పోతుంటే ఇక రాష్ట్రంలో పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. పట్టణ ఆరోగ్య కేంద్రాలు పెట్టామని గొప్పలు చెప్పుకోవడం కాదని వాటి నిర్వహణను కూడా ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఉండాల్సిన బాధ్యత పాలకులపై ఉందన్నారు. మురికివాడల్లో ప్రత్యేక డ్రైవ్ లు నిర్వహించాలని నగర కమీషనర్ ను ఆయన కోరారు. డయేరియా తో మరణించిన చిన్నారి సరితా కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. డయేరియాతో మరో మరణం సంభవించకుండా పాలకులు , అధికారులు క్షేత్రస్థాయిలో గట్టి చర్యలు తీసుకోవాలని ఆళ్ళ హరి కోరారు. బాధితులను పరామర్శించిన వారిలో రెల్లి యువ నేత సోమి ఉదయ్ కుమార్ , చెన్నం శ్రీకాంత్, పులిగడ్డ గోపి ,గద్దం రోశయ్య, సాయి తదితరులున్నారు.

# యువత చేతిలో ఓటే ఆయుధం - రావిపాటి సాయి కృష్ణ



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : యువత చేతిలో ఆయుధం ఓటు ఆ ఓటు వేయకుంటే ప్రజాస్వామ్యానికే చేటు" అని మొదటి ఓటు వేయబోయే యువతీ యువకుల ఓటు ఈ రాష్ట్ర దశ దిశ మార్చేలా ఉండేలా కానీ వృధా కారాదని మాజీ ఐఏఎస్ ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్ బూర్ల రామాంజనేయులు, మాజీ ఎమ్మెల్సీ రాయపాటి శ్రీనివాస్ కోరారు. తెలుగు దేశం పార్టీ ఎన్నికల శంఖారావంలో భాగంగా మొట్టమొదటి సారి ఓటు హక్కు వినియోగించుకోబోయే యువతీ యువకులకు "ఈ రాష్ట్రానికి నారా చంద్రబాబు నాయుడు గారి ఆవశ్యకతను వివరిస్తూ చేపట్టిన "మై ఫస్ట్ ఓట్ టు సిబిఎన్ పేరుతో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా మొదటి సారి ఓటు హక్కు వినియోగించుకునే యువతతో ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బూర్ల రామాంజనేయులు ,మాజి ఎమ్మెల్సీ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ గార్ల ఆధ్వర్యంలో చౌడవరంలోని చిప్స్ ఫార్మసీ కాళాశాలలో తెలుగుయువత జిల్లా అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ నేతృత్వంలో గుంటూరు జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమంలో టి ఎన్ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మన్నవ వంశి కృష్ణ,రాష్ట్ర ఐటీడీపి ఉపాధ్యక్షులు పంచుమర్తి శేషు లతో కలిసి చేబ్రోలు హనుమయ్య ఫార్మసీ కళాశాలలో ఓటు యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ భారీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం విద్యార్థిని విద్యార్థులతో మాజీ ఐఏఎస్ రామాంజనేయులు ఇంటరాక్ట్ అయ్యారు. ఓటు వేసే ప్రక్రియలో ఎలాంటి మెళకువలు పాటించాలో కళ్ళకు కట్టినట్లు చూపుతూ జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఏర్పాటు చేసిన డమ్మీ ఈవీఎంలు వాటిల్లో ఉన్న బటన్లు నొక్క గానే గుర్తు పక్కనే ఎరుపు రంగు లో ఉన్న లైట్ వెలుగుతూ ఓటు పడట్లు శబ్దం వచ్చేలా ఏర్పాటు చేయడం మరియు ఓటు వేసాక వివి ప్యాట్ లో కనపడి అదృశ్యం అయ్యే స్లిప్ నమూనాలను యువకులతో ఓటు వేయించి పంచి పెట్టిన తీరు విద్యార్థినులను భారీగా ఆకట్టుకుంది.

# మున్సిపాలిటీలలో ఇంధనం పొదుపు అవసరం

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : మున్సిపా లిటీలలో ఇంధన పొదుపు అవసరం తప్పనిసరి అని నగర పాలక సంస్థ ఈఈ జె.శ్రీనివాస్ తెలిపా రు. ఏపి స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ మిషన్ (ఏపిఎస్ఈసిఎం) ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక అరండల్ పేట లోని గీతా రీజన్సీలో జిఎంసి ఇంజినీర్లకు, ఎమినిటి కార్యదర్శులకు ఇందన పొదుపుపై శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఈఈ శ్రీనివాస్ మాట్లాడుతూ మున్సిపాలిటీల్లో విద్యుత్ బిల్లులను తగ్గించడానికి ఇంధన ఆదా మరియు శక్తిని ఆదా చేయవలసిన అవసరం ఉందన్నారు. వీధి దీపాలు 5-10%, పంపింగ్ - 20-25%, మురుగు పంపింగ్ - 15-20% %డ% మున్సిపల్ భవనాలు 5-10% శక్తి పొదుపుకు అవకాశం ఉంది. ఈ ప్రభుత్వ ప్రాయోజిత శిక్షణా కార్యక్రమం నుండి ఎలా ప్రయోజనం పొందాలో తెలుసుకోవాలని అతను తన ఇంజనీర్లకు సూచించారు. ఏపిఎస్ఈసిఎం డిఈఈ



మాట్లాడుతూ జి.శ్రీనివాసులు ఏపిఎస్ఈసిఎం కార్యకలాపాల గురించి, బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ మద్దతుతో వారు వివిధ కార్యకలాపాలను ఎలా అమలు చేస్తున్నారో వివరించారు. మునిసిపాలిటీల్లో మునిసిపాలిటీల్లో ము డిమాండ్ సైడ్ మేనేజ్‌మెంట్ కింద లోడ్ తగ్గించేందుకు ఇంధన సామర్థ్య పంపులను అమలు చేసేందుకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం లక్ష్యం. హైదరాబాద్‌లోని సిరి ఎక్సెర్జీ %డ% కార్బన్ అడ్వైజరీ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ జి సుబ్రహ్మణ్యం మాట్లడుతూ ఇంధన పొదుపు ఆవశ్యకత మరియు మున్సిపల్ వాటర్ పంపింగ్ మరియు స్ట్రీట్ లైటింగ్‌లో శక్తిని ఎలా ఆదా చేసుకోవాలో ఆయన వివరించారు. శక్తిని ఆదా చేయడం ద్వారా మనం నేరుగా విద్యుత్ బిల్లులను తగ్గించవచ్చు, అదనంగా మనం బొగ్గు, చమురు మరియు గ్యాస్ వంటి వేగంగా క్షీణిస్తున్న వనరులను కూడా సంరక్షించవచ్చు మరియు స్థిరత్వాన్ని కాపాడుకోవడానికి కార్బన్ ఉద్గారాలను తగ్గించవచ్చు. మున్సిపల్ ఆదాయంలో ఎక్కువ భాగం విద్యుత్ బిల్లుల చెల్లింపుకే వినియోగిస్తున్నందున, ఇతర అభివృద్ధి పనులకు నిధులు అందుబాటులో లేవు. శక్తిని ఆదా చేయడమే కాకుండా మన పర్యావరణాన్ని కాపాడుకోవడానికి కూడా మనం ఇంధన సంరక్షణ కార్యకలాపాలను అమలు చేయాలి. శిక్షణలో ఈఈలు కొండా రెడ్డి, కోటేశ్వరరావు, ఇంజినీరింగ్ అధికారులు, ఎమినిటి కార్యదర్శులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పరిశోధన దృష్టిని అలవర్చుకోవాలి



గుంటూరు, మేజర్ న్యూస్ : హిందూ ఫార్మసీ కళాశాలలో భూమి పూజ చేస్తున్న త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి హిందూ ఫార్మసీ కళాశాల సిల్వర్ జూబ్లీ లో త్రిపుర గవర్నర్ ఇంద్రసే నారెడ్డి విద్యార్థులు నిత్యజీవితంలో తారసపడే విషయాలపై పరిశోధనా దృష్టిని అలవర్చుకోవాలని త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. స్థానిక హిందూ ఫార్మసీ కళాశాల లో సిల్వర్ జూబ్లీ భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభకు కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు అధ్యక్షత వహించారు. త్రిపుర గవర్నర్ ప్రసంగాన్ని కొనసాగిస్తూ విద్యార్థులు జీవితంలో వినియోగించే వస్తువులను దృష్టి కోణంతో చూడాలన్నారు. దీనికి ఉదాహరణగా తనకు ఎదురైన కొన్ని సందర్భాలను వివరించారు. అరటి బెరడులో మంచినీటిని తాగే అలవాటు కొన్ని ప్రాంతాల్లో ఉందని, అరటిబెరడు లో ఏ కెమికల్స్ ఆరోగ్యానికి సహకరిస్తున్నాయి పరిశోధించవచ్చన్నారు. త్రిపురలో ప్రజలు గుమ్మడికాయ ఆకులతో బజ్జీలు, గుమ్మడికాయ కాడలతో కూరలు చేసుకుంటారని, దీని వెనుక ఆరోగ్యకరమైన ప్రయోజనాలు ఉన్నాయన్నారు. అలాగే అడవిలో మృగాలు అనారోగ్యంతో ఉన్నప్పుడు కొన్ని చెట్ల మొదళ్లను తింటాయని, ఆ మొదళ్లలో ఉన్న ఔషధ గుణాలను గుర్తించి పరిశోధన చేయాలని చెప్పారు. ఇలా కనిపించే ప్రతి విషయంలోను ఫార్మసీ విద్యార్థులు దృష్టి పరిశోధన దృక్పథంతో ఉండాలన్నారు. ఫార్మసీ రంగంలో మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. కళాశాల పూర్వ విద్యార్థులను కళాశాల అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు చేయాలని యాజమాన్యానికి సూచించారు. 125 సంవత్సరాల క్రితం సంస్కృతం నేర్పించేందుకు ప్రారంభించిన హిందూ పాఠశాల ఈరోజు అన్ని విభాగాల కళాశాలలుగా అభివృద్ధి చెంది పేద విద్యార్థులకు అండగా నిలవడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ మధుసూదన రావు, కళాశాల పూర్వ చైర్మన్ డాక్టర్ మన్నవ రాధాకృష్ణమూర్తి, లక్ష్మీపతి పగడాల సాంబశివరావు, కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును కాపాడుకుందాం.. ఆరేటి రామారావు



పొన్నూరు మేజర్ న్యూస్ : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటుచేసిన బోర్డును కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఏఐటీయూసీ పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షుడు ఆరేటి రామారావు పిలుపునిచ్చారు.కేంద్ర ప్రభుత్వం 1996 వ సంవత్సరంలో భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయగా ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం 2009 సంవత్సరంలో మన దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి భవన నిర్మాణ కార్మికులను ఆదుకొనుట కొరకు ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ మరియు ఇతర నిర్మాణ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆ సంక్షేమ బోర్డు నందు రాష్ట్రవ్యాప్తంగా 22 లక్షల మంది కార్మికులు తమ పేర్లను నమోదు చేసుకుని ఉన్నారని ఆయన పేర్కొన్నారు. తద్వారా భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నుండి సంక్షేమ పథకాలు అనుభవిస్తూ ఉన్నారు. అయితే ఇప్పటి ముఖ్యమ ంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత ఒక్క కార్మికునికి కూడా సంక్షేమ పథకాలు ఇవ్వలేదని ఏఐటీయూసీ పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు ఆరేటి రామారావు అన్నారు. కార్మికులు పనిచేయు ప్రదేశంలో మరణించిన లేక ప్రమాదవశాత్తు గాయపడిన లేక సహజ మరణం పొందినటువంటి కార్మికులకు సంక్షేమ బోర్డు నుండి ఇవ్వవలసిన కార్మికుల డబ్బుని జగన్మోహన్ రెడ్డి ఇవ్వక కార్మికులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. కార్మికుని కుమార్తె ప్రసవ సందర్భంలో ఇవ్వవలసిన 20వేల రూపాయలు కార్మికులకు ఇవ్వడం లేదని కార్మికులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నందు కార్మికులు గుర్తింపు కార్డు కొరకు మరియు చేసినటువంటి రొక్కముగాని భవన నిర్మాణ యజమాని చెస్ రూపంలో ఇచ్చినటువంటి అమౌంట్ గాని 1600 కోట్ల రూపాయలను కార్మికులకు ఇవ్వకుండా పక్కదారి మళ్లించారని అన్నారు.లక్షలాదిమంది భవన నిర్మాణ కార్మికుల ఓట్ల ద్వారా అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి గారు కళ్ళు తెరవవలసిన అవసరం ఉందని లేకుంటే భవననిర్మాణ కార్మికులే ఆయనను వచ్చే ఎన్నికలలో గద్దె దింపుతారని అన్నారు. ఈ నెల 29వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అన్ని కలెక్టర్ల ఆఫీసులో ముందు జరిగేటువంటి ధర్నాలు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఆరేటి పిలుపునిచ్చారు. నిర్బంధాలను ఎదుర్కొంటూ ప్రతి కార్మికుడు గుంటూరు కలెక్టర్ ఆఫీస్ వద్దకు 29వ తేదీన చేరి ధర్నాను విజయవంతం చేయవలసిందిగా ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈకార్యక్రమంలో పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గుమ్మడి రోశయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో రాడ్ బెండింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం మరియదాస్ , బోరు ప్లంబింగ్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కంచర్ల సుధీర్ , గుర్రపుశాల అచ్చయ్య , పెయింటింగ్ యూనియన్ రాజు , మరియు అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## 29న పోరంకిలో మినీ జాబ్ మేళా...!

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కల్పన శాఖ సంయుక్త అద్వర్యంలో, జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను ఫిబ్రవరి 29 వ తేదీన ఉదయం 9:30 గంటలకు, పోరంకి లోనీ శ్రీనివాసనగర్ లో గల HappyMinds ట్రైనింగ్ సెంటర్"లో "మినీ జాబ్ మేళా" నిర్వహించనున్నట్లు డి.విక్టర్ బాబు, జిల్లా ఉపాధి కల్పన అధికారి, ఎస్.శ్రీనివాసరావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి సంయుక్తంగా తెలియజేసారు. ఈ జాబ్ మేళా లో ముత్తూట్ ఫైనాన్స్, హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్ వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కంపెనీలలో గల వివిధ ఉద్యోగాలకు ఇంటర్, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన వారు అర్హులని, ఎంపిక అయిన వారికి నెలకు సుమారు రూ.12,000/- నుండి రూ.20,000/- ల వరకు వేతనముతో పాటు ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు కలవని, ఈ నెల 29న నిర్వహించబోయే జాబ్ మేళాకు హాజరయిన అభ్యర్ధులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు ఏపీఎస్ఎస్‌డీసీ సంస్థ జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్. శ్రీనివాసరావు తెలిపారు. ఆసక్తి, తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా skilluniverse.apssdc.in లింక్‌లో తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ అయ్యి, సదరు మినీ జాబ్ మేళాకు రెజ్యూమె లతో లేదా బయోడేటా ఫోరమ్ లతో తో పాటు ఆధార్, సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో ది.29-ఫిబ్రవరి-2024 గురువారం ఉదయం 9:30 గంటలకు, పోరంకి లోనీ శ్రీనివాసనగర్ లో గల HappyMinds ట్రైనింగ్ సెంటర్" కు రావాలని, మరిన్ని వివరాలకు 96666 15539 నంబర్ను సంప్రదించాలని తెలిపారు.

## నియోజకవర్గ ఓటర్లను ఓటు అడిగే హక్కు నాకే ఉంది



**పెడన,మేజర్ న్యూస్ :** గతంలో నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా పనిచేసిన సందర్భంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని అందుకే ఈ నియోజకవర్గంలో ఓటు అడిగే హక్కు నాకు మాత్రమే ఉందని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోరబడ్డ వెదవ అన్నారు.ఈ మేరకు ఆయన మండల పరిధిలోగల బల్లిపర్రు గ్రామంలో వంగవీటి మోహనరంగా, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివా ళులర్పించారు. ఈ సందర్భంగా బూరగడ్డ మాట్లాడుతూ గతంలో మల్లేశ్వర నియోజకవర్గం సమయంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని రైతులకు అన్ని పంటలకు నీళ్లు అందించామని తెలిపారు అంతేగాక తుఫాన్ లాంటి విపత్తు లు వచ్చినప్పుడు పూర్తిగా విద్యుత్తు లైనులు ధ్వంసం అయితే యుద్ధ ప్రాతిపదికన పంచాయతీలలో నిధులు లేకపోయినా మరామ్మత్తులు చేయించామని పేర్కొన్నారు. ఈ నేషనల్ హైవే కూడా గతంలో ఎంతో పోరాడేమని మచిలీపట్నం కోనేరు సెంటర్లో నిరాహార దీక్షలు కూడా చేశామని తెలిపారు. ఆ నిరాహార దీక్షల ఫలితమే ఈరోజు ఈ నేషనల్ హైవే నిర్మాణం అని అన్నారు. రాబోయే ఎన్నికలలో ఈ నియోజకవర్గంలో తప్పక పోటీ చేస్తానని ఘంటా పదంగా తెలిపారు. నియోజవర్గం మొత్తం ఎక్కడ ఏ సమస్యలు ఉన్నాయి మురికి కాలువల మరమ్మత్తులు,పంటకాలవల మరమ్మత్తులు ప్రతిదీ తనకు అనుభవమేనని చెప్పారు.ఈ కార్యక్రమంలో కాగిత చంటి, అర్జంపూడి సత్యనారాయణ, మేక రవీంద్రబాబు, ఇందుమూరి సీతారామయ్య, తదితరులు ఉన్నారు.

## ఎన్నికల ప్రచారంలో జై భీమ్ శ్రీనివాస్



**నందిగామ, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్:** నేను నందిగామ ఎమ్మెల్యే గెలిచిన వెంటనే మొట్టమొదటి బత్తెనపాడు గ్రామానికి రోడ్డు వేస్తాను,అదే నా ప్రధమ కర్తవ్యం అని నియోజకవర్గ టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయవాడ పార్లమెంటు టిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జై భీమ్ శ్రీనివాస్ అన్నారు. బత్తెనపాడు గ్రామంలో ప్రచారంలో పర్యటిస్తూ గ్రామంలో నివసించే ప్రజలందరూ ఎస్సీ మాలలు అని వివక్ష చూపించి ఏ రాజకీయ పార్టీ ఇప్పుడు వరకు బత్తెనపాడు సంబంధించిన రోడ్డు వేయలేదు.గ్రామానికి రోడ్డు వేయకుండా వివక్ష చూపించిన రాజకీయ పార్టీల్ని భవిష్యత్తు ఎలక్షన్ బొంద పెట్టాలి.ఈ రాజకీయ పార్టీలకు బత్తెనపాడు గ్రామ ప్రజల యొక్క ఓట్లు మొత్తం కావాలి. గ్రామానికి సంబంధించిన మౌలిక వసతులు మాత్రం కల్పించడంలో ఈ రాజకీయ పార్టీలు కావాలనే వివక్ష చూపిస్తూ ఉన్నాయి. కాబట్టి భవిష్యత్తు ఎలక్షన్ లో గ్రామ ప్రజలందరూ ఈ రాజకీయ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా జై భీమ్ శ్రీనివాస్ గ్రామస్తులకు కోరారు.

# ప్రజలకు, బ్యాంకులకు మధ్య వారధిగా ఆర్థిక అక్షరాస్యతా కేంద్రాలు




**ఎన్టీఆర్ జిల్లా, మేజర్ న్యూస్ :** బ్యాంకు పథకాలు, సేవలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ ఆర్.కె.మహాన అన్నారు. మంగళవారం విజయవాడ రూరల్ మండలం, రామవరప్పాడు గ్రామంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రజలకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కల్పిస్తున్న సామాజిక భద్రత పథకాలు, డిజిటల్ చెల్లింపు వ్యవస్థలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని, గ్రామీణ ప్రజలకు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండేలా, వ్యక్తిగత వివరాలు గోప్యంగా ఉంచుకునేలా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లకు సూచించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్ మువ్వల శ్రీధర్ మాట్లాడుతూ ఆర్థిక అక్షరా స్యత ద్వారా కుటుంబ ఆదాయాలు పెరుగుతాయని, గ్రామీణ పేదలు, ప్రజలు ప్రభుత్వ పథకాలు బ్యాంకుల ద్వారా లబ్ధి పొందే విధంగా ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దటంలో ఆర్థిక అక్షరాస్యతా కేంద్రాలు కీలక పాత్ర పోషించాలని అన్నారు. ఎన్టీఆర్ జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ కె.ప్రియాంక మాట్లాడుతూ ప్రజలకు, బ్యాంకులకు మధ్య వారధిగా ఆర్థిక అక్షరాస్యతా కేంద్రాలు పని చేస్తాయని ఎన్టీఆర్ జిల్లాలో 15 మండలాల్లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆర్థిక సహకారంతో ఈ కేంద్రాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి. ఆంజనేయులు మాట్లాడుతూ జన సురక్ష పథకాలను ప్రజలకు అందించడం కోసం పూర్తిస్థాయిలో శ్రమించాలని, ప్రజలకు ఆర్థిక, సామాజిక భద్రతలను అందించడంలో బ్యాంకులు ఎనలేని కృషిచేస్తున్నా యని, బ్యాంకు ద్వారా ప్రజలకు అందే సామాజిక సేవా పథకాలను విస్తృతం గా ప్రచారం చేయాలని కౌన్సిలర్లను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ ప్రతినిధి గౌతమ్, సంస్థ ప్రాజెక్టు మేనేజర్ వి.అశోక్ కుమార్, రాష్ట్ర సమన్వయకర్త వై. బాబురావు, జిల్లా సమన్వయకర్త కె.శ్రీనివాసరావు, విజయవాడ రూరల్ ఆర్థిక అక్షరాస్యతా కేంద్రం కౌన్సిలర్లు చింతిరాల చక్రవర్తి, సగ్గుర్తి వినోద్, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువతకు స్థానికంగానే పెద్ద సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లా - రాష్ట్ర ప్రభుత్వం జాబ్ మేళాలు నిర్వహించడం ద్వారా యువతకు వారి విద్యార్హత కు తగిన విధంగా స్థానికంగానే పెద్ద సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోందని ఉపాధి కల్పన శాఖ డిప్యూటీ డైరెక్టర్ వి.హిమ బిందు తెలిపారు.ఉపాధి కల్పన శాఖ, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ సంయుక్త అధ్వర్యంలో బుధవారం నాడు విజయవాడ ఉపాధి కల్పన కార్యాలయ ఆవరణలో జరిగిన మెగా జాబ్ మేళా కు విశేష స్పందన లభించింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన హిమ బిందు మాట్లాడుతూ అందివచ్చిన అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.యువతకు ఉపాధి కల్పించేందుకు ఉపాధి కల్పన శాఖ అందించే సేవలన్నిటిని భారత ప్రభుత్వం వారి నేషనల్ కెరియర్ సెంటర్ తో అనుసంధానం చేయడం జరిగింది అని అన్నారు.అదే విధంగా ఇంజినీరింగ్, డిగ్రీ, ఎంబీఏ,ఐటిఐ తదితర ఇతర టెక్నికల్ రంగాలపై నేటి యువత మక్కువ చూపడంతో వారి అవసరాలకు అనుగుణంగా ఉపాధి కల్పన శాఖ సేవలన్నిటిని ఎంప్లమెంట్ వెబ్ పోర్టల్ ద్వారా మరింత సులభతరం చేశామని ఆమె తెలిపారు. అనంతరం రీజినల్ ఎంప్లాయిమెంట్ అధికారి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా నిరుద్యోగ సమస్య అనేది ఉండకూడదని, చదువుకున్న ప్రతీ ఒక్కరికీ ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉండాలనేది ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.జిల్లా ఉపాధి కల్పన అధికారి దేవరపల్లి విక్టర్ బాబు మాట్లాడుతూ యువత ఉపాధి సాధించేందుకు మెలుకువలు పాటించాలని అన్నారు. మెగా జాబ్ మేళాకు హాజరైన వారికి ఇంటర్వ్యూల్లో ప్రశ్నలకు ఎటువంటి బెరుకు లేకుండా ధైర్యంగా సమాధానాలివ్వాల్సి ఉంటుందని విక్టర్ బాబు తెలిపారు. అలాగే



ఇంటర్వ్యూ చేసే వారిని మెప్పించేందుకు అవసరమైన కమ్యూనికేషన్స్ స్కిల్స్ పట్ల విద్యార్థులు శ్రద్ధ తీసుకోవాలన్నారు. లాంగ్వేజెస్‌లో కమ్యూనికేషన్స్ స్కిల్స్‌ను ఎంతగా ఇంప్రూవ్ చేసుకుంటారో.. మీ భవిష్యత్ అంత బాగుంటుందన్నారు. అనుకున్నది ఎఫెక్టివ్‌గా చెప్పడం,ఎదుటివారికి అర్థమయ్యేలా మీ అభిప్రాయాన్ని వివరించడమనేది కమ్యూనికేషన్స్ స్కిల్స్‌లో ముఖ్యమన్నారు. నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ యువత దురలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. యువతను సన్మార్గంలో పయనింపజేసేందుకు మరిన్ని కార్యక్రమాలను నిర్వహించనున్నామని తెలిపారు. ఈ జాబ్ మేళా కు దాదాపు 210 మంది హాజరయ్యారు అని అందులో ఇంటర్వ్యూ ద్వారా 53 మంది ఎంపికయ్యారు అని అయా సంస్థల ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వై.సత్య బ్రహ్మం, ఎస్.జయరాజు, ప్లేస్మెంట్ అధికారి మధు సంస్థల ప్రతినిధులు నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సేవకు రాజకీయాలే మార్గం కాదు




### ఎన్నో సేవా కార్యక్రమాలను రోటరీ క్లబ్‌లోనే చూస్తుంటా
### టీడీపీ నాయకులు డాక్టర్ పెమ్మసాని

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** తెనాలి నగరంలోని రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమానికి టీడీపీ నాయకులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ ప్రజాసేవ చేయాలంటే నేడు రాజకీయాలే మార్గం కాదని, రోటరీ క్లబ్ ద్వారా కుల, మతాలకు అతీతంగా ఎలాంటి స్వార్థం లేకుండా జరుగు తున్న సేవా కార్యక్రమాలను చూస్తే అర్థమవుతుందని అన్నారు. కుట్టు మిషన్లు, స్కాలర్ షిప్‌లు, విద్యార్థులకు సహాయ సహకారాలు అందించడం వంటి ఎన్నో సేవా కార్యక్రమాలను ఒక రోటరీ క్లబ్ లోనే చూస్తుంటామని తెలిపారు. ఆర్టీసీ కార్మికుల యూనియన్, పలు ఆసుపత్రి వర్గాలకు ఈ ప్రభుత్వం వల్ల ఎదురవుతున్న సమస్యలు ఈ సందర్భంగా తన దృష్టికి వచ్చాయని చెప్పారు. ఎక్కడికి వెళ్లినా ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ బిల్లులు పెండిం గ్ సమస్యలే ఉంటున్నాయన్నారు. కేవలం ఒక్క ఛాన్స్ అన్నమా టకు కట్టుబడి ఓట్లు వేసిన నేటి ఓటర్లకు ఈ ప్రభుత్వం చుక్కలు చూపిస్తుందని, ఈసారి ప్రజలు ఇచ్చే తీర్పు ఈ ప్రభుత్వానికి చెం పపెట్టులా ఉండాలని సూచించారు. ఈ జగన్ ప్రభుత్వం మరో 15 ఏళ్లు కనపడదు అన్న నమ్మకం ఉంటేనే ఏ పారిశ్రామిక వేత్తలైనా పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తారని, కానీ ఈ ప్రభుత్వం పరిశ్రమలను ఆహ్వానించ లేని నిస్తేజంలో ఉంది కాబట్టే పారిశ్రామికవేత్తలు కూడా వెనుకడుగు వేస్తున్నారని వివరించారు. చాలా మంది నా ఒక్క ఓటు వేయకపోతే ఏముందిలే అనుకొని ఇంటి నుంచి బయ టకు రావ డంలేదని, అలాంటి ఎన్నో ఓట్లు ఆగిపోవడం వల్లే గతంలో తెలం గాణలో 40% పైగా ఓట్లు ఆగిపోయాయి అన్నారు. ఈ కార్యక్రమంలో రోట రీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంతపురం అధ్యక్షులు పావులూరు రాంబాబు, కార్య దర్శి నెల్లూరు వెంకటేశ్వరరావు, ట్రెజరర్ కేఎల్ జగదీశ్వరరావుతో పాటు రైస్ మిల్లర్స్, మోటార్స్, రైతు సంఘం, గోల్డ్ మర్చంట్స్, బిల్డర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తానా ఫౌండేషన్ సహకారంతో కుట్టుమిషన్ల పంపిణీ





**నందిగామ, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్:**ఉత్తర అమెరికాకు చెందిన తానా ఫౌండేషన్ సహకారంతో నందిగామలో 100 మంది మహిళలకు విజయవాడ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కేశినేని శివనాథ్ (చిన్ని) కుట్టు మిషన్ లను పంపిణీ చేశారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో మహిళలకు మిషన్లు పంపిణీ చేశారు. ఉత్తర అమెరికా తెలుగు సంఘం సౌజన్యంతో మిషన్లను మహిళలకు కేశినేని చిన్ని అందజేశారు.మహిళలకు స్వయం ఉపాధి కల్పించే నిమిత్తం తానా సంఘం ఈ కార్యక్రమం చేపట్టింది.రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వం మహిళలపై దాడులు అత్యాచారాలతో దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని ఇచ్చింది అన్నారు. వైసిపి పాలనలో మహిళలకు రక్షణ కరువైందని అన్నారు.

రాష్ట్రంలో ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేక యువత పక్కా రాష్ట్రాలకు వెళ్తుంటే పనులు లేక వ్యవసాయ కూలీలు ఇతర జిల్లాలకు వలసలు వెళ్తున్నారన్నారు మహా శక్తి పథకం ద్వారా రాష్ట్రంలో అందరి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం ఆడబిడ్డ నిధి ద్వారా 18 ఏళ్ల దాటిన మహిళలకు నెలకు 1500 అందజేయడం జరుగుతుందని తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి ఏడాదికి 15000 చొప్పున ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుందని దీపం పథకం పేరుతో ప్రతి ఇంటికి ఏటా ఉచితంగా మూడు వంటగ్యాస్ సిలిండర్లు తెలుగుదేశం, జనసేన ప్రభుత్వం అధికారంలో కి రాగానే ప్రారంభించడం జరుగుతుంది కేశినేని చిన్ని అన్నారు. ఈ కార్యక్రమానికి సహకారం అందించిన ఉత్తర అమెరికా తెలుగు సంఘం తానా ఫౌండేషన్ ట్రస్టు పుట్టగుంట సురేష్ కి, కేశినేని చిన్ని కి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ అభ్యర్థులు గెలవాలని పాదయాత్ర



**నందిగామ, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్:** వైయస్ జగన్ మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రిగా విజయం సాధించాలని,డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు, ఎంపీ కేశినేని నాని భారీ మెజారిటీతో గెలవాలని కోరుకుంటూ నిర్వహిస్తున్న పాదయాత్రను ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ప్రారంభించారు.జయంతి గ్రామం నుండి పరిటాల ఆంజనేయ స్వామి దేవాలయం వరకు జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఇప్పల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభమైన పాదయాత్రలో పెద్ద ఎత్తున వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మహిళలు పాల్గొన్నారు.ముందుగా జయంతి గ్రామంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి.. మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అభివృద్ధే లక్ష్యంగా సాగుతున్న పాలనలో రాష్ట్రం దేశంలోనే ఆదర్శంగా నిలిచింది. గ్రామాల్లో 98% శాతం గృహాలకు జగనన్న విషయం పథకాల ద్వారా లబ్ది జరిగింది.గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పూర్తిగా రూపుమాపి.. గాంధీజీ కలలు తన గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేసేలా జగనన్న గ్రామ సచివాలయ, వాలంటీర్ వ్యవస్థలను రూపొందించి ఇంటి ముందుకే ప్రభుత్వ పరిపాలన తీసుకొచ్చారు.రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారు.. లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకువచ్చి పరిశ్రమలు నెలకొల్పారు.. జగనన్నే మా భవిష్యత్ అంటూ.. యువత వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలుస్తున్నారు.ప్రజలందరి ఆశీస్సులు.. ఆ దేవుడు దయతో.. మరోసారి నందిగామలోను.. రాష్ట్రంలో నూ.. జగనన్న నేతృత్వంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేస్తాం.. తెలుగుదేశం పార్టీని బంగాళాఖాతంలో కలిపేయడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారు. అనంతరం పాదయాత్ర నిర్వహిస్తున్న జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఇప్పల కృష్ణారెడ్డి నీ అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సానుభూతిపరులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణదారుల నుండి నాకు రక్షణ కల్పించండి



**నందిగామ, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్:** పట్టణంలోని నకిరికంటి వెంకటేశ్వర్లు తండ్రి రాజగోపాలం, వయస్సు 70 సం.రాలు, సీనియర్ సిటిజన్ న్యాయం చేయాలని సోమవారం పత్రిక ప్రకటన ద్వారా తెలుపుతూ నందిగామ తహశీల్దార్ వారి కార్యాలయం నుండి ఆర్ ఏ సి 528/2023 25.10. 2023 0: 26.10.2023, తిరుగు సమాదానం తహ శీల్దార్ వారి కార్యాలయంలో చెప్పిఉన్నాను. దానికి గాను సదరు తహశీల్దార్ వారు విచారించి నాకు ది: 16.11.2023 ఎండార్స్ మెంట్ ఇచ్చిఉన్నారు. అందులో 'నేను నందిగాను జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో ఆర్జీ దారుడైన గోపు వెంకట శ్రవణ్ కుమార్, 7 గురు ఇతరుల పై దావాను, సదరు దావా కోర్టులో పెండింగ్ లో ఉన్నందున కోర్టు వారి తుది ఉత్తర్వులు ప్రకారం తగు చర్యలు తీసుకోబడును అని నందిగామ తహశీల్దార్ వారు విచారణ జరిపి నాకు ఎండార్స్ మెంట్ ద్వారా తెలిపారని అన్నారు.తదుపరి రెవెన్యూ డివిజనల్ అధికారి వారికి కూడా నేను పైన తెలిపిన సంగతులను ఆర్జీ ఇచ్చినాను, వారు కూడా ది 15.02.2024 న స్పెషల్ రిజిస్టర్ నెం. /2095/2023 ఎండార్స్ మెంట్ ఇచ్చినారు, అయిన సదరు గోపు వెంకట శ్రావణ కుమార్ మళ్ళీ మళ్ళీ అదే సర్వే నెంబర్ల పై తప్పుడు పోర్జరి అఫిడవిట్ కల్పించి, సదరు నందిగామ మండల తహశీల్దార్ వారికి ఆర్జీలు ఇస్తుంటే సంబంధిత అధికారులు ఎలా స్వీకరిస్తున్నారు, ఒక్క సారి అధికారులు విచారణ జరిపి ఎండార్స్ మెంట్ ఇస్తే అదే విషయం పై అర్జీ ఎలా స్వీకరిస్తున్నారు. నందిగామ తహశీల్దార్ వారికి తప్పుడు అఫిడవిట్ తయారు చేసి ఫోర్జరి చేసి ప్రభుత్వ అధికారులకు మోసగించి తప్పుడు ధృవపత్రాలు (ఫోర్జరీ)ను మీకు సమర్పించి మా యొక్క స్వాదిన అగ్రిమెంట్ అయిన ఆర్ఎస్ నెంబర్ 639లో 0.21 సెంట్లు,, R.S.No.639/1లో 0.25 సెంట్లు వెరసి 0.46 సెం ట్లులలో పొజిషన్ సర్టిఫికేట్ తీసుకోవాలని, జాయింట్ లో ఉన్నటువంటి స్థలాన్ని ఎటువంటి హక్కులు గాని, పార్టీషన్ గానీ లేని స్థలానికి, అక్రమంగా ఎటువంటి పర్మిషన్ లేకుండా రేకుల షెడ్ నిర్మించినారు. ఐ ఏ నెంబర్ 140/2023 in OS No. 102/2023 ఆస్తి పై దావా పూర్తి అయ్యే వరకు ఇంజక్షన్ ఆర్డర్ అమలులో ఉండేవిధంగ, కోర్టు లో ఉన్న దావా షెడ్యూల్ ఆస్తి సర్వే నెంబర్లలో ఎటువంటి అనుమతులు మంజూరు చేయవద్దని, క్రయ విక్రయాలు కట్టడాలు జరుపవద్దని ది. 15.12.2023 కోర్టు లో దావా పెండింగ్ లో ఉండగనే, దావాలో ప్రతివాది అయిన గోపు వెంకట శ్రవణ్ కుమార్, తహశీల్దార్ వారి ఉత్తర్వులను ఉల్లంగిస్తూ తప్పుడు అఫిడవిట్లు, పత్రాలు తయారు చేసి ప్రభుత్వ అధికారులను మోసగించి, అబద్దపు సంగతులు చెప్పి ప్రభుత్వ, మున్సిపల్ అధికారులను తప్పుదోవ పట్టించి, సదరు స్థలములో న్యాయబద్ధంగా వాటాలు పంచుకోకుండానే అక్రమంగా నిర్మాణంచేస్తున్న జాయింట్ లో ఉన్నటువంటి ఖాళీ స్థలములో ఎటువంటి మంజూరు పత్రం లేకుండా అనధికారంగా షెడ్ నిర్మిస్తున్న, కోర్టుదావా లో ప్రతివాదులు అయిన గోపు వెంకట శ్రవణ్ కుమార్ కు ఇతరులపై కోర్టులో దావా పూర్తి అయ్యేవరకు దావా షెడ్యూల్ ఆస్తి పై పొజిషన్ సర్టిఫికేట్, ఇంటిపన్ను, నీటి కుళాయి పన్ను, కరెంట్ మీటర్, వగైరా ఇతరత్రా ఎటువంటి సర్టిఫికేట్ లు మంజూరు చేయవద్దని, కోర్టు వారి ఉత్తర్వుల అనుసరించి సంబంధిత అధికారులకు తెలియపర్చి తక్షణమే దీనిపై చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కాగిత



**కృత్తివెన్ను ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ :** పెడన నియోజకవర్గం తెలుగు దేశం జనసేన ఉమ్మడి అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ మండలంలో పర్యటించారు. మంగళవారం కృత్తివెన్ను గుడిదిబ్బ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ దుర్గా పార్వతి సమేత నాగేశ్వర స్వామి వారిని దర్శించుకుని కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగిత మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని పెడన నియోజకవర్గంలో తెలుగుదేశం జెండా ఎగరాలని మరల చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొని అపూర్వ స్వాగతం పలికారు. బైక్ ర్యాలీ నిర్వహించి కృష్ణ ప్రసాద్ కి తమ మద్దతును తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఒడుగు తులసిరావు, నాయకులు కూనసాని చిన్న, శ్రీనివాస్, చేకూరి వెంకట్రావు, నడకుదుటి ఆంజనేయులు, తిరుమని ఏసుబాబు, వీర్రాజు, యాదవ రెడ్డి ఏడుకొండలు, రావూరి తాతాజీ, కుమార్ స్వామి,మాట్లం సర్పంచి పాండు, జనసేన ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కూనసాని నాగబాబు, జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పెదకల్లేపల్లి దుర్గా నాగేశ్వరుని హుండీ లెక్కింపు



**చల్లపల్లి / మోపిదేవి మేజర్ న్యూస్ :** దక్షిణ కాశీగా పేరు గాంచిన పెదకల్లేపల్లి లోని శ్రీ దుర్గా నాగేశ్వర స్వామి వారి దేవస్థానం హుండీలను మంగళవారం లెక్కించారు. 16 నెలలకు గాను రూ.5,05,910/- ఆదాయం వచ్చినట్లు చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల సహాయక కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు తెలిపారు. బంగారం గ్రా.1.383 మిల్లీ గ్రాములు, వెండి గ్రా.96.756 మిల్లీ గ్రాములు వచ్చాయన్నారు. భక్తులు శ్రీ దుర్గా నాగేశ్వరునికి కానుకలుగా సమర్పించిన హుండీల లెక్కింపు కార్యక్రమం దేవాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో నిర్వహించారు. మచిలీపట్నం డివిజన్ దేవాలయాల ఇన్స్పెక్టర్ కే శ్రీనివాసరావు ఆలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో వస్త్ర దానం



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** స్థానిక నిమ్మతోట లోని సియోను వృద్ధ ఆశ్రమంలోని వృద్ధులకు జనసేన నాయకులు, అక్షయ డెవలపర్స్ అధినేత మాదివాడ వెంకట కృష్ణ (క్రిస్టియన్) వస్త్ర దానం చేశారు. ఆశ్రమం లోని వృద్ధులందరికీ భోజనం ఏర్పాటు చేసి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాదివాడ వెంకట కృష్ణ మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ఇటువంటి అనేక ప్రజా సేవా కార్యక్రమాలు చేస్తామని ఇదే విధంగా అవనిగడ్డ నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తానని మాదివాడ వెంకట కృష్ణ (క్రిస్టియన్) వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కృష్ణా సంయుక్త కార్యదర్శి ఉస్మాన్ షరీఫ్, చల్లపల్లి మండల అధ్యక్షులు చోడగం విమల్ కృష్ణ, మోపిదేవి మండల అధ్యక్షులు పూషడపు రత్నగోపాల్, అవనిగడ్డ నియోజకవర్గ ఐటీ కోఆర్డినేటర్ సూదాని నందగోపాల్, చల్లపల్లి మండల ప్రధాన కార్యదర్శి తోట మురళీ కృష్ణ, మోపిదేవి మండల కార్యదర్శి కలపాల ప్రసాద్, చల్లపల్లి మండల కార్యదర్శి గోళ్ళ ప్రసాద్, చల్లపల్లి మండల ఉపాధ్యక్షులు ఉరిమి మణికాంత్, చల్లపల్లి టౌన్ అధ్యక్షులు బొందలపాటి వీరబాబు, పసుపులేటి రవికుమార్, మత్తి శివనంది, పినిశెట్టి నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎస్ఐ ఆస్తుల పరిరక్షణ కోసం కమిటీ పరిశీలన



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మండలంలోని విద్యానగరం గ్రామంలో గల 58 ఎకరాలు సిఎస్ఐ చర్చికి సంబంధించిన భూములను మంగళవారం పరిశీలించారు. చర్చికి సంబంధించిన అన్యాక్రాంత మవుతున్న భూములను వారు పరిశీలించి ఆందోళన చెందారు. చర్చి ఆవరణలో నిర్మాణం జరుగుతున్న అక్రమ కట్టడాలను వారు పరిశీలించి రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం వారు సిఎస్ఐ కి సదరు భూములను లిఖితపూర్వకంగా అప్పజెప్పడం జరిగింది. ఈ భూములలో విద్య,వైద్యం, ఉపాధి కోసం పలు శిక్షణా తరగతులను క్రైస్తవ సోదరులకు,ఇతరులకు నిర్వహించి వారి జీవితాల్లో వెలుగు నింపారు. మిగతా భూములలో సిఎస్ఐ సంస్థ వివిధ రకాల పంటలను పండించి క్రైస్తవుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటును అందించింది. కాలక్రమేనా కొంతమంది అక్రమార్కులుఈ భూములపై కన్నేసి తమ హస్త గతం చేసుకోవాలని చూస్తున్నారు. ఈ భూములపై కన్నేస్తున్న వారిపై ఆ భగవంతుడు కఠిన శిక్ష విధిస్తాడని కమిటీ పేర్కొంది. గతంలో ఈ భూముల లో తారకరామా ఎత్తిపోతల పథకం,సంబంధించిన కాలువ నిర్మాణం పనులు కూడా జరిగినాయి. దీనికి సంబంధించిన నష్ట పరిహారం కూడా సిఎస్ఐ సంస్థకి దక్కింది. ప్రస్తుతం ఈ అక్రమార్కులు అక్రమ కట్టడాలను కట్టడానికి ప్రారంభించినారు. వీటిని యుద్ధ ప్రాతిపదిగిన తొలగించాలని జి కొండూరు మండల రెవెన్యూ అధికారుల ను కమిటీ కోరింది. ఈ కార్యక్రమంలో కృష్ణా గోదావరి డయాసిస్ సెక్రెటరీ డాక్టర్ టి రవికుమార్, ట్రెజరర్ ఎస్.అలెగ్జాండర్, అసిస్టెంట్ సెక్రెటరీ డిడి సుధాకర్, పాస్టర్లు బోర్డ్ సెక్రెటరీ ఎంఆర్.జే.జేప్రకాష్, డీనరీ చైర్మెన్లు,, ప్యారిస్ పాస్టర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తెలుగు జన విజయకేతన జండా భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి : లుక్కా సాయి రామ్ గౌడ్



**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** తెలుగు జన విజయకేతన జండా భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి అని మచిలీపట్టణం నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయి రామ్ గౌడ్ అన్నారు. మచిలీపట్టణం పార్లమెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లుక్కా సాయి రామ్ గౌడ్ మాట్లాడుతూ తాడేపల్లి గూడెంలో తెలుగుదేశం జనసేన పార్టీల ఉమ్మడి ఎన్నికల శంఖారావం తెలుగు జన విజయకేతన జండా భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలనీ కృష్ణా జిల్లా తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులకు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జగన్ మోహన రెడ్డి అధికారంలో వచ్చినప్పటినుండి రాష్ట్రంలో ప్రతి వర్గం నష్టపోయిందని, దోచుకోవడం దాచుకోవడం తప్ప రాష్ట్రంలో ఒక్క అభివృద్ధి పని కూడా జరపలేదని తెలిపారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాలమీద అన్యాయంగా దాడులు, అక్రమ కేసులు పెటడం, అందుకు నిదర్శనమే అసలు ఎటువంటి ఆధారాలు లేని స్కిల్ డెవెలప్మెంట్ కేసులో నారాచంద్రబాబునాయుడు ని అన్యాయంగా అరెస్ట్ చేసి 53 రోజులు రిమాండ్ లో పెట్టడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా గౌడ సాధికారక కన్వీనర్ పామర్తి కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.




## దిశ చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించిన నందివాడ ఎస్సై ఎన్. చంటిబాబు

**నందివాడ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని తమిరిశ గ్రామ జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థినీ విద్యార్థులకు మంగళవారం దిశ చట్టం,రోడ్లపై ఆడపిల్లలు తీసుకోవలసిన జాగ్రత్తలపై నందివాడ ఎస్సై ఎన్. చంటిబాబు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా విద్యార్థి,విద్యార్థినీలతో ఎస్సై చంటిబాబు మాట్లాడుతూ విద్యార్థులు ముఖ్యంగా ఆడపిల్లలు దిశ చట్టంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. స్కూల్ నుండి నేరుగా ఇంటికి వెళ్లే మార్గ మధ్యలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు పలకరించిన ఏమైనా తినుబండారాలు ఇచ్చిన తీసుకోవద్దని ఆయన సూచించారు. మార్గమధ్యలో ఏదైనా సమస్య వస్తే వెంటనే దిశ యాప్ ద్వారా 121,100 కు కాల్ చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ స్మార్ట్ ఫోన్లు దిశ యాప్ కలిగి ఉండాలన్నారు. గడిచిపోయిన సమయం తిరిగి రాదని చాలా జాగ్రత్తగా చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థులకు స్మార్ట్ ఫోన్ యొక్క ఉపయోగాలు చెప్పి ప్రతి దానిలో మంచి చెడు రెండు అంశాలు ఉంటాయని విద్యార్థి విద్యార్థులు మంచిని మాత్రమే స్వీకరించాలన్నారు. ముఖ్యంగా యువత పొగాకు మద్యం వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు.

# నియోజకవర్గంలో రోజుకు ఒకరు తెరపైకి..

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో జనసేన, టిడిపిల పొత్తులో భాగంగా రోజుకు ఒకరూ తెరపైకి వస్తున్నారు. జనసేన, తెలుగుదేశం పార్టీల అధ్యక్షులు పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడులు ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా 94 మంది టిడిపి అభ్యర్థులను, 5 గురు జనసేన పార్టీ అభ్యర్ధులను ప్రకటించారు. ఈ ప్రకటనలో జిల్లాలో దిగువ ప్రాంతం అయిన అవనిగడ్డ నియోజకవర్గం కీలకం కాగా, ఈ నియోజకవర్గంకు సంబంధించి టిడిపి, జనసేన పార్టీలు అభ్యర్థులను ప్రకటించలేదు. దీనిపై బుద్ధప్రసాద్ ఫేస్ బుక్ ద్వారా తన సందేశాన్ని ఇవ్వడంతో టిడిపి నేతలు కొంత మంది ఊగిపోతూ కొంత మంది రాజీనామా చేయడానికి సిద్దం కాగా, కొంత మంది నియోజకవర్గంలోని గ్రామ సర్పంచ్లు సైతం రాజీనామా చేసేందుకు సిద్దంగా ఉన్నామంటూ ప్రకటనలు చేశారు. ఈ తరుణంలో సోమవారం నియోజక వర్గంలోని మోపిదేవి మండలంలో ఆ పార్టీ నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున సమావేశమై అవనిగడ్డ తెలుగుదేశం పార్టీకి కంచుకోట అని అవనిగడ్డను తెలుగుదేశం పార్టీకే కేటాయించాలని రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు ఎంత ముఖ్యమో, నియోజకవర్గానికి మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ కూడా అంతే ముఖ్యమని టిడిపి, జనసేన పార్టీ అధ్యక్షులు గ్రహించి, బుద్ధప్రసాద్కు టిడిపి సీటు కేటాయించాలని, లేని పక్షంలో జనసేన పార్టీకి అవనిగడ్డ సీటు కేటాయిస్తే జనసేన టిక్కెట్ అయిన బుద్ధప్రసాద్కే ఇవ్వాలని తీర్మానం చేశారు. అయితే గత నాలుగు రోజులుగా జనసేన పార్టీ టిక్కెట్ ప్రముఖ పారిశ్రామిక వేత్త విక్కుర్తి శ్రీనివాస్కు కేటాయించినట్లు ప్రచార మాధ్యమాల ద్వారా హల్చల్ చేస్తూ ఉండటంతో విక్కుర్తి అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తెలుగుదేశం, జనసేన పార్టీల పొత్తులో భాగంగా మొట్టమొదటి సారిగా తాడేపల్లి గూడెంలో బహిరంగ సభ ఆ యా పార్టీల అధ్యక్షులు నిర్వహించనుండటంతో అవనిగడ్డ నుండి విక్కుర్తి శ్రీను ఆద్వర్యంలో వంద కార్లతో జనసైనికులు బయలుదేరేందుకు సిద్ధమవుతున్నారు. మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి ఆద్వర్యంలో కూడా అదే విధంగా తరలి వెళ్ళేందుకు జనసైనికులను సిద్ధం చేస్తున్నారు. కొన్ని ప్రచార మాధ్యమాల ద్వారా మాదివాడ వెంకట కృష్ణకు సీటు కేటాయిస్తున్నట్లు వస్తున్న ప్రచారంతో వెంకట కృష్ణ కూడా తన అనుచరులను తాడేపల్లిగూడెంలో జరిగే బహిరంగ సభకు తరలించేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. తెలుగుదేశం, జనసేన పార్టీల అధ్యక్షులు అభ్యర్ధులను ప్రకటించినప్పటికి చివరి క్షణంలో కూడా మార్చే అవకాశం ఉంటుందని చెప్పడంతో ఏ క్షణంలో ఎవరు ఉంటారో కూడా తెలియని అయోమయ పరిస్థితిలో నియోజకవర్గ ఓటర్లు ఆలోచనలో పడ్డారు. ఏది ఏమైనా అవనిగడ్డ టిక్కెట్ ఏ పార్టీ అయినా సరే ఆ పార్టీ అభ్యర్ధికి బి ఫాం ఇచ్చి నామినేషన్ వేసే వరకు ఎవరికి టిక్కెట్ కేటాయించారనేది మాత్రం చెప్పలేని పరిస్థితిలో నియోజకవర్గ ఓటర్లు.



## టీడీపీ - జనసేన సంయుక్తంగా జెండా పోస్టర్ ఆవిష్కరణ

**నందిగామ, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్:** పట్టణం లోని గీతా మందిర్ సెంటర్లో మంగళవారం జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి, జనసేన తెదేపా నేతలతో కలిసి జండా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యురాలు తంగిరాల పాల్గొన్నారు. అనంతరం నందిగామ నియోజకవర్గం తెలుగుదేశం జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా తంగిరాల సౌమ్య పేరు ఖరారు కావడంతో స్థానిక జనసేన తెదేపా నేతలతో కలిసి సౌమ్యకు రమాదేవి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న టిడిపి,జనసేన నాయకులు పాల్గొన్నారు.

## పట్టణంలో కాగిత విస్తృత పర్యటన



**పెడన,మేజర్ న్యూస్ :** ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో నియోజకవర్గ టిడిపి శాసనసభ అభ్యర్థిగా కాగిత కృష్ణ కృష్ణ ప్రసాద్ ను ఆ పార్టీ అధినేత ప్రకటించిన నాటి నుండి పట్టణ, మండల పరిధిలో ప్రముఖులను కలుస్తూ రాబోయే ఎన్నికలలో తనకు సహకరించాలని తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని నియోజకవర్గ టిడిపి శాసనసభ అభ్యర్థి కృష్ణ ప్రసాద్ ప్రముఖులను కోరుతున్నారు. ఈ సందర్భంగా కాగిత పట్టణంలో విస్తృత పర్యటనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో జనసేన, టిడిపి ఉమ్మడి అభ్యర్థిగా తనను తమ పార్టీ అధినేతలు ప్రకటించడంతో రాబోయే ఎన్నికలలో తనకు తప్పక విజయాన్ని చేకూర్చాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు, పట్టణ టిడిపి అధ్యక్షులు ఎక్క ల శ్యామలయ్య, వాహబ్ ఖాన్, పరసా జితేంద్ర, తదితరులు ఉన్నారు.

## బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ కార్యక్రమం



**నందిగామ, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్:** పట్టణంలోని కే వి ఆర్ కాలేజ్ల్మో నందిగామ రెవిన్యూ డివిజనల్ అధికారి పి సాయిబాబు అధ్యక్షతన నందిగామ మండలం లోగల బూత్ స్థాయి అధికారులకు మాస్టర్ ట్రైనర్ల చేత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నందిగామ రెవెన్యూ డివిజన్ అధికారి పి సాయిబాబా బూత్ స్థాయి అధికారులకు వారి యొక్క విధి బాధ్యతల గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నందిగామ తహసిల్దార్, నందిగామ మున్సిపల్ కమిషనర్, ఎలక్షన్ సెక్టార్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాను వెంటనే నిలుపుదల చేయాలి



**నందిగామ, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్:** మండలంలోని కంచల గ్రామంలో అనుమతులు లేకుండా అక్రమ రవాణా చేస్తున్న ఇసుక లారీలను తెలుగు దేశం పార్టీ శ్రేణులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు వీరంకి వీరాస్వామి మాట్లాడుతూ రాష్ట్ర సంపదను కొల్లగొడుతూ పక్క రాష్ట్రాలకు తరలి వెళుతున్న కోట్లాది రూపాయల అక్రమ ఇసుక రవాణాను నిలువరించకుండా అధికారులు చోద్యం చూస్తున్నారు.అక్రమ ఇసుక రవాణాకు అడుగడుగున అధికార పార్టీ నేతలకు అడుగులకు మడుగులొత్తుతున్న అధికారుల తీరు నిజంగా శోచనీయం అన్నారు.తక్షణమే అక్రమ ఇసుక రవాణా చేస్తున్న లారీలను అదుపులోకి తీసుకొని బాధితులపై శాఖపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.